భారత ప్రభుత్వం

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

# నిష్ఠ

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సమగ్రాభివృద్ధి కై జాతీయస్థాయి కార్యక్రమం

# భాషల బోధన

## (Pedagogy of Languages)

సమగ్రశిక్షా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

2020

# భాషల బోధన

## (Pedagogy of Languages)

## ఉపోద్ఘాతం / పరిచయం

ఈ మాడ్యూల్/కరదీపిక ద్వారా రాష్ట్రస్థాయి విషయ నిపుణులు మరియు ముఖ్య విషయ నిపుణులను వివిధ భాషాబోధన ప్రక్రియలను గురించి అవగాహన కల్పిస్తుంది. భారతదేశంలో బహుభాషలు మాట్లాడే ప్రజలున్నారు. ఈ మాడ్యూల్ భారతదేశంలో వివిధ భాషా ప్రక్రియలు, భాష ద్వారా విద్యా ప్రగతి భాషలు మరియు భాషలు బోధించే విధానాలు మదింపు ప్రక్రియలను గురించి భాషోపాధ్యాయులకు సమగ్ర అవగాహన కల్పిస్తుంది.

## కరదీపిక లక్ష్యాలు

భాషాభ్యసనం, భాషాబోధన పద్ధతులను గురించిన చర్చ మరియు ప్రతిస్పందనలకు సంబంధించిన అంశాలు ఈ కరదీపిక ద్వారా విషయ నిపుణులు, ఉపాధ్యాయులు పొందుతారు. ఇది తరగతి గది సందర్భాలను వివిధ కృత్యాలను / కార్యకలాపాలను హిందీ / మాతభాష (మన రాష్ట్రంలో తెలుగు, ఉర్దూ, కన్నడం, తమిళం, ఒడియా) మరియు అంతర్జాతీయ భాష ఆంగ్లంలో నేర్చుకున్న విభిన్న భాషా నైపుణ్యాలను వివిధ విషయాలను వివరిస్తుంది. లింగ సమానత్వం ప్రత్యేకావసరాలు గల విద్యార్థులను ఇతరులతో అనుసంధానం చేయడం లాంటి అంశాలను పరిష్కరించడానికి ఆలోచనలు, వ్యూహాలు, ఆచరణలు ఈ కరదీపిక అందిస్తుంది. వైవిధ్య భరితమైన అనేక సందర్భాలలో విభిన్న భారతీయ భాషల బోధనలోని బోధన విధానాలు కృత్యాలు / ప్రక్రియలు స్వీకరించవచ్చు అని తెలుపుతుంది. కరదీపిక చివరి విభాగం భాగస్వాములు / వినియోగదారుల పరిపుష్టిని మదింపుచేసే విధానాన్ని సూచిస్తుంది. మాడ్యూల్ / కరదీపిక, నిర్మాణం / రూపం ఈ కింది విధంగా ఉంటుంది.

- భాషాభ్యాసనం, అభ్యసనంలో భాష యొక్క ప్రాధాన్యత భారతదేశంలో భాషాభ్యసనం, బోధనా సందర్భాలు / పరిస్థితులు, భాష-విద్య విధానం, త్రిభాషాసూత్రం మరియు బహుభాషాస్థితి / బహుళ భాషల పరిస్థితి/ వాదం (Multilingualism).
- ప్రథమ, ద్వితీయ, తృతీయ భాషగా భాషలను బోధించుట.
- భాషా బోధన లక్ష్యాల అభ్యసన ఫలితాలను సాధించడం.
- వినడం (శ్రవణం), మాట్లాడడం (భాషణం), చదవడం (పఠనం), రాయడం (లేఖనం), వ్యాకరణం, పదజాలం మొదలైన భాషా నైపుణ్యాల సాధనకై అవగాహన కల్పించడం, ఆంగ్లం మరియు హిందీ / మాతృభాషలలో (తెలుగు, ఉర్దూ, కన్నడం, తమిళం, ఒడియా మరియు పలు గిరిజన భాషలు) ఉదాహరణలతో కూడినసాహిత్యంపై అవగాహన కల్పించడం.
- భాషా మదింపు దాని ప్రక్రియలు-నిరంతర మదింపు తోటివారి మదింపు, స్వీయమదింపు మరియు నివేదికలు తయారుచేయుట / ఫలితాలు నివేదించుట.

- జాతీయ మరియు విద్యాసంబంధిత అంశాలను పరిష్కరించడం అంటే ...
- లింగం, ప్రత్యేక అవసరాలు, బహుభాషా స్థితివాదం భిన్నత్వం మొదలగువాటిని సమీకృతం చేయడం ద్వారా బోధనాభ్యసన ప్రక్రియలను సమ్మిళితంగా మార్చడం లాంటిది.

**అభ్యాస లక్ష్యాలు**

- భాషల బోధనా విధానాలు గురించి వివరించే ఈ కరదీపిక రాష్ట్రస్థాయి విషయ నిపుణులకు, కీ రిసోర్స్ పర్సన్లకు ఉపయోగకరంగా ఉంటుంది / సహాయకారిగా ఉంటుంది.
- భాషా విద్య యొక్క భావనలను అవగాహన చేసుకోవడం, భాషాభ్యసనం – స్వభావం, అభ్యసనంలో భాషా పాత్ర బహుళ భాషా స్థితి / వాదం (మల్టీలింగ్వలిజం) ఒక వనరు / ఒక వ్యూహం, భాషా విద్యా విధానం, బహుభాషలు మాట్లాడే భారతదేశ సందర్భాలలో భాషా బోధన లక్ష్యాలు భావనలు, జాతీయ విద్యా ప్రమాణ చట్రం–2005 తాత్వికత
- సమ్మిళిత సమీకృత భాషా నైపుణ్యాల బోధనా విధానాన్ని అక్షరాస్యత అభివృద్ధికి, భాషాభ్యసనంలో వినియోగించడం గురించి ఉపాధ్యాయులు అవగాహన చేసుకోవడం విద్యార్థుల / పిల్లల వ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించడానికి సందర్భోచిత కార్యకలాపాలలో పిల్లలను నిమగ్నం చేయడం, ప్రామాణికమైన పరామర్శ గ్రంథాలు / పుస్తకాలు అందించడం, మదింపు ప్రక్రియలను ఒక ఉపగమంగా భావించడం.
- వివిధ దశలలో భాషా బోధనాభ్యసనం కొరకు అభ్యసన ఫలితాలను సాధించడానికి వీలుగా బోధనాభ్యసన ప్రక్రియలను, ప్రణాళికలను రూపొందించడం.
- భాషా నైపుణ్యాలను వినడం (శ్రవణం) మాట్లాడటం (భాషణం) చదవడం (పఠనం) రాయడం (లేఖనం) వ్యాకరణాలు, పదజాలం బోధించే వివిధ వ్యూహాలను సమగ్రంగా ఉపయోగించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణను ఇవ్వడం / చైతన్య పరచడం.
- అభ్యాసకుడు, లింగ వివక్ష, ప్రత్యేక అవసరాలు సమ్మిళిత తరగతి గది పాఠశాల ఆధారిత మదింపు, పాఠశాలల్లో పూర్వవృత్తి విద్య మరియు దానికి సంబంధించిన సమస్యలను తెలుసుకోవడం, సాధారణ అంశాలను గురించి అవగాహన పెంపొందించుకోవడం.
- నిరంతర సమగ్ర మూల్యాంకన ప్రక్రియలను మరియు వ్యూహాలను అర్థం చేసుకోవడం, అభ్యసన ఫలితాలను నమోదు చేయడం మరియు తరగతి వారీగా వివిధ విషయాలలో (సబ్జెక్టులలో) అభ్యసన ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయుల సామర్థ్యాభివృద్ధిని పెంపొందించేలా చూడడం.

## భాష మరియు అభ్యసనం

### భారతదేశంలో భాషాభ్యసన పరిస్థితులు / సందర్భాలు

మానవులందరికీ మరియు సమాజానికీ భాష ఒక ఆవశ్యకమైన భాగం / నిత్య వ్యవహారంలో విడదీయరానిది. ప్రతి పిల్లవాడు తన మాతృభాషను ఎలాంటి కష్టమైన ప్రయత్నం లేకుండానే సహజంగా అలవోకగా నేర్చుకుంటారు. ఇది మానవుడు సహజంగా భాషలు నేర్చుకునే ప్రవృత్తులను లక్షనాలను తెలుపుతుంది. పిల్లలు పెరిగే కొద్దీ పరిసరాలలోని భాషా వ్యవహర్తలతో నియతంగా, అనియతంగా ఎన్ని భాషలైనా నేర్చుకుంటారు. పిల్లల భాషాభ్యసనానికి లేక నేర్చుకోవటానికి పొందడానికి పరిశీలన, వర్గీకరణ, తయారీ, ధృవీకరణ వంటి విధానాలు అమలు పరచవచ్చు. విద్యలో భాష యొక్క పాత్రను పూర్తిగా ప్రశంసించడం కొరకు, భాష యొక్క స్వభావంపై సంపూర్ణ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి. ఇది జీవితం మరియు సమాజంలోని ఇతర అంశాలతో దానికి గల అంతః సంబంధం గురించి తెలుపుతుంది. భాషాభ్యసనం గురించి ఊహలు మరియు భాష నేర్చుకునే ప్రయత్నం చేసే లేదా అభ్యసించే వారికి ఏ విధంగా మద్ధతు కల్పించగలమో తెలుపుతుంది. భారతదేశంలో అనేక భాషలు మాట్లాడే వారున్నారు, ఒక సాధారణ భారతీయ తరగతి గదిలో బహుభాషలను మాట్లాడే వారిని గూడ చూడవచ్చు. పిల్లలు తమ మాతృభాషతో తరగతి గదికి వచ్చి / పాఠశాలకు వచ్చి ఒకేసారి లేదా తర్వాత రాష్ట్ర లేదా ప్రాంతీయ, అంతర్జాతీయ భాష ఆంగ్లాన్ని నేర్చుకుంటారు. ఆంగ్లాన్ని భారతదేశంలో చాలా రాష్ట్రాలలో ద్వితీయ భాషగా భావిస్తూ నేర్చుకుంటున్నరు / నేర్పిస్తున్నారు. భాషను నేర్చుకోవటానికి ఎలాంటి పరిస్థితులున్నాయి. అదే విషయంపై భాషోపాధ్యాయులుగా మనం అవగాహన చేసుకోవాలి. ప్రతిస్పందించాలి.

**ఇందుకు మనమే కొన్ని ప్రశ్నలు వేసుకొని జట్లలో చర్చిద్దాం**

**చర్చించండి మరియు ప్రతిస్పందించాలి**

- మీరు మీ మాతృభాషను ఎలా నేర్చుకున్నారో మీకు గుర్తుందా?
- మీ ప్రథమ / మాతృభాష అభ్యసన అనుభవాలకు చెందిన ప్రత్యేక వివరాలు / సందర్భాలను గుర్తు చేసుకొని రాయండి. మీ ద్వితీయ భాష అభ్యసన అనుభవాలను రాయడానికి ప్రయత్నించండి.
- మాతృభాష మరియు ద్వితీయ భాష యొక్క రెండు అభ్యసన అనుభవాల మధ్య తేడాను గూర్చి మీరేమనుకుంటున్నారు? నేర్చుకునే దశలు రెండూ ఒకేలా ఉన్నాయా?
- తరగతి గదిలో సబ్జెక్టులు మరియు భాషా బోదనాభ్యసనకు పిల్లల భాషలను మనం ఉపయోగించవచ్చా?

విద్యార్థులు పాఠశాలకు వారి మాతృభాషతో వస్తారు. వారి వయసు జ్ఞానాత్మక స్థాయిని బట్టి వారికి వారి భాష బాగా తెలుసు. వీరు తమ భాషలో ఎవరితోనైనా సంభాషించగలరు. ఉపాధ్యాయులు భాషా బోధకులుగా పిల్లలకు భాషాపరమైన అవగాహన జ్ఞానాన్ని ఎలా సద్వినియోగం చేయాలో తెలుసుకొని మొదటి భాషను మరింతగా అభ్యసించేలా చేసి ద్వితీయ తృతీయ భాషా అభ్యసనకు తోడ్పాటు సంబంధించాలి.

పదాలు పదాల మధ్య శబ్దాలు ఎలా ఏర్పడతాము? అనే విషయాలను నేర్చుకుంటున్న అభ్యాసకులకు భాషా పరమైన అవగాహన ఉండాలి. వారు ఉపయోగించే భాష అంతర్గత వ్యాకరణ నియమాలకు లోబడి ఉంటుంది. అయితే దీనివల్ల వారికి వ్యాకరణ నియమాలను బాగా తెలిసినట్లు కాదు. పిల్లలు తరగతి గదిలో ప్రవేశించాలో ఇంగ్లీష్ లేదా ఏదైనా ద్వితీయభాష వంటి రెండో కొత్త భాషను నేర్పుటకొరకు ముందుకు సాగాల్సి ఉంటుంది.

**బహుళ భాషాస్థితి / వాదం**

**(Multilingualism)**

- భారతీయ గుర్తింపుకు రాజ్యాంగ బద్ధత కల్పించాలి.
- బహుళా భాషావాదం అనేది ఒక సహజ దృగ్విషయం. ఇది జ్ఞానాత్మక సర్దుబాటు మరియు విద్యా విషయక సాధనకు సానుకూల భావనకు సంబంధించినది.
- ఇటీవల అనేక అధ్యయనాలు జ్ఞానాత్మక అభివృద్ధి విద్యా విషయక సాధనకు ద్విభాషావాదం (Bilingualism) యొక్క అనుకూల సంబంధాన్ని సమర్థవంతంగా తెలియజేయాలి.
- వారికి ఉన్న విస్తృత భాషా నైపుణ్యాల పరిధి వల్ల నాకు వివిధ సామాజిక పరిస్థితులను చర్చించగలరు.
- ఇప్పుడు మనం బహుభాషావాదం, జ్ఞానాత్మక పెరుగుదల మరియు విద్యార్జనకు మధ్య సానుకూల సంబంధం ఉంది అని తెలుసుకున్నాం కాబట్టి మనం పాఠశాలల్లో బహుభాషావాదాన్ని అమలు పరచాల్సిన అవసరముంది.

తరగతి గదిలో బహుభాషావాదాన్ని అమలు పరచటానికి అభ్యాసకుల భాషను మరియు జ్ఞానాన్ని ఒక వనరుగా భావించాలి. ఇది Language-1 (మాతృభాష) మరియు ఇతరభాషల మధ్య ఒక వంతెన నిర్మించడానికి దోహదపడుతుంది. బహుభాషా వాదానికి తరగతి గది మొత్తం ఒక వనరుగా ఉంటుంది.



## ప్రథమ, ద్వితీయ, తృతీయ భాషగా భాషలు నేర్చుకోవాలి

ప్రథమ భాష / మాతృ భాషను ప్రయత్న పూర్వకంగా నేర్చుకుంటాన్నాననే విధంగా కాకుండా సహజ వాతావరణంలో నేర్చుకుంటారని మనకు తెలుసు. రెండవ లేదా విదేశీ భాషా బోధన పరిస్థితుల విషయంలో ఇది వర్తించదు. రెండో, మూడో భాషలు నేర్చుకునే అభ్యాసకులకు భాషలు నేర్చుకోవడానికి ఇంటి వాతావరణం అందుబాటులో ఉండదు. దీనివల్ల అభ్యాసకులు పరిమిత సమయంలో భాషాభ్యసనంలో పాల్గొనడం ద్వారానే భాష నేర్చుకుంటారు. ఆంగ్లభాషా బోధన – భారతదేశంలో ఆంగ్లేతర మాధ్యమంలో లేదా అల్ప వనరులతో కూడిన ఆంగ్ల మాధ్యమ బోధన వాతావరణంలో లేదా ఏదైనా ఇతర భారతీయ భాషా మాధ్యమాలలో ఏదైనా ప్రాంతంలో భాష ఆధిపత్యం లేని (హిందీయేతర రాష్ట్రాలలో హిందీ భాషలాగ) ఇలాంటి పరిస్థితులకు ఉదాహరణలుగా భావించవచ్చు. బోధనాభ్యసన వ్యూహాలు ప్రక్రియల ద్వారా భాషను ప్రథమ, ద్వితీయ లేదా తృతీయ భాషగా నేర్చుకోవడాన్ని డిమాండ్ చేయవచ్చు. ఒక భాషను ప్రథమభాషగా నేర్చుకోవడానికి విద్యా ప్రణాళిక మరియు బోధనసామగ్రి ప్రామాణికమైన సాహిత్య మరియు సాహిత్యేతర గ్రంథాలపై కేంద్రీకరించడం వైవిధ్యభరితమైన మరియు డిమాండింగ్ ఉన్న సందర్భంలో నేర్చుకోవడం ద్వారా భాషను విస్తృతంగా ఉపయోగించడానికి వీలు కలుగుతుంది. ద్వితీయ భాష నేర్పుతున్న సందర్భాలలో పిల్లలకు భాషను పరిచయం చేయడం నుంచి ప్రారంభం కావాలి. తరువాత భాషా నైపుణ్యాలను మరింత పెంపొందించడానికి అవకాశం కల్పిస్తే పిల్లలు భాషను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తారు. పై రెండు సందర్భాలలో ఒక భాషను అభ్యసించడం (నైపుణ్యాలు పరంగా మరియు వ్యాకరణ సముపార్జన) రెండో భాషకు అనుకూలమౌతుంది. ఒక విధంగా చెప్పాలంటే, పిల్లల్లో భాషా కౌశలం ఏ భాషాభ్యసనానికైనా పునాదిగా పని చేస్తుంది. భారతీయ భాషలు ఒకే భాషా సముదాయంలో రెండవ లేదా మూడవ భాషగా ఇతర భాషా సముదాయ పరిస్థితులలో కూడ రెండు సందర్భాలను చూడవచ్చు.

హిందీ ఉర్దూ లేదా ఇతర ఏ భారతీయ భాష అయినా కూడ ఇతర ప్రాంతాలలో ద్వితీయ తృతీయ భాషగా బోధించబడుతుంది. ఉదాహరణకు హిందీ దక్షిణాది రాష్ట్రాలో మరియు ఈశాన్య రాష్ట్రాలలో అది మూడోభాషగా ఉంది. భాషా బోధనకు సంబంధించిన సామగ్రి మరియు బోధనా ప్రక్రియలు హిందీ ప్రాంతాలలో ఒక విధంగా ఉంటే, దీనిని ద్వితీయ, తృతీయ భాషగా బోధించుటలోని పరిస్థితులలో వ్యత్యాసం ఉంది. ప్రథమ భాషతో పోలిస్తే ద్వితీయ, తృతీయ భాష ప్రథమ భాషతో పోలిస్తే ద్వితీయ, తృతీయ భాష బోధనాభ్యసన పరిస్థితుల్లో వ్యత్యాసం ఉంటున్నది. ఇతర ఉదాహరణల్లో ఒడిశా, సిక్కిం, నాగాలాండ్, మణిపూర్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో గిరిజన / మైనర్ భాషా పరిస్థితులను చెప్పుకోవచ్చు. సిక్కిం రాష్ట్రాన్ని ఉదాహరణగా తీసుకుందాం. ఇక్కడ బోధనామాధ్యం ఆంగ్లం మరియు అధికారికంగా ప్రథమ భాషగా ఆంగ్లం ఉంది. పిల్లలు మాతృభాషను రెండవ భాషగా, మరియు హిందీని మూడవ భాషగా నేర్చుకుంటున్నారు. దీనివల్ల మూడవ భాషగా నేర్చుకుంటున్నాను. దీనివల్ల భాషాతరగతి గది చాల సంక్లిష్టంగా / క్లిష్టంగా ఉంటుంది. ఆంగ్లం పాఠశాల వెలుపల వాతావరణం లేదు. కానీ మొదటి భాషగా మరియు ద్వితీయభాషగా

పరిగణించబడుతుంది. మాతృభాష రెండవ భాషగా పరిగణించబడుతుంది. ఈ పరిస్థితిలో ఉపాధ్యాయుడు తన పాఠ్యబోధన ప్రణాళిక ఎలా తయారు చేసుకోగలడు?

## చర్చ ప్రతిస్పందన

పిల్లలు ద్వితీయ లేదా తృతీయ భాషను నేర్చుకోవడానికి ముందే వారికి అప్పటికే వారు వారి మాతృభాష (ప్రథమభాష) మీద పట్టు కలిగి ఉంటారు. ప్రథమ భాష / మాతృభాషలోని వర్ణమాలలోని అక్షరాలు వారికి తెలుసు. ప్రథమ భాషలో మాట్లాడుతారు. చదువు గలుగుతారు. అంటే ఉపాధ్యాయుడు తృతీయ భాషకు చెందిన పదాలు అక్షరాలను నేర్పడం ప్రారంభించవచ్చా?

మీ రాష్ట్రంలో ఎన్ని భాషలు నేర్పుతున్నారు? మీ రాష్ట్రంలో త్రిభాషా సూత్రాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని భావిస్తున్నారా?

## విద్యా ప్రణాళిక అంతటా భాష – నేర్చుకోవడంలో భాష ప్రాధాన్యత
## (Language Across Curriculum - Importance of Language in Learning)

ప్రతి ఉపాధ్యాయుడూ మాధ్యమ భాష (Medium of instruction) భాషపై పట్టు సాధించి ఉండాలి. ఎందుకంటే వివిధ సబ్జెక్టుల బోధనలో భాష ప్రముఖ పాత్ర పోషిస్తుంది. విజ్ఞానశాస్త్రం, పరిసరాల విజ్ఞానం, సాంఘిక శాస్త్రం, గణితం మొదలగునవి నేర్చుకుంటూనే భాష నేర్చుకోవడం జరుగుతుంది. భాష ద్వారా వివిధ భావనలు మరియు విషయాలను అర్థం చేసుకుంటారు. వివిధ సబ్జెక్టులలోని పాఠ్యాంశాలు, కృత్యాలను గురించి ప్రణాళిక చేసేటప్పుడు భాష గురించి కూడ దృష్టి పెడితే విషయాలతో పాటు భాషకు కూడ ప్రయోజనం చేకూరుతుంది. సబ్జెక్టు వారీగా ఇతివృత్తాల ఆధారంగా పని చేయడం వల్ల వివిధ విషయాలకు సంబంధించిన బోధనాభ్యసనంతో పాటు భాష నేర్చుకోవడం కూడ వృద్ధి చెందుతుంది. అర్థవంతమైన సందర్భానుగుణంగా భాషను ఉపయోగించినప్పుడు అభ్యాసకులు పూర్తిగా నిమగ్నమయితే అభ్యసనం ప్రామాణికమవుతుంది. విద్యాప్రణాళిక అంతటా భాషాభ్యసనం జరగాలన్న రెండు కృత్యాలు కూడ ఉన్నాయి.

**మొదటి కృత్యం :** విద్యార్థులు నాలుగు జట్లుగా ఏర్పడాలి. ఇరుగుపొరుగు వారినుండి 'నీరు' అనే ఇతి వృత్తానికి చెందిన పదాలను, పద బంధాలను గమనించి సేకరించమనాలి. అభ్యాసకులు ఈ పదాలు పదబంధాలు చార్ట్‌మీద రాసి తరగతి గది గోడలపై ప్రదర్శించాలి. పరిసరాల విజ్ఞానం (EVS) సైన్సు, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులలోని సమాచారం, సేకరించిన పధాలు, పదబంధాల ఆధారంగా ప్రతి జట్టు పేరా గ్రాఫ్‌లుగా రాయవచ్చు.

**రెండవ కృత్యం :** విద్యార్థులు చేసే ప్రాజెక్టు పనులు వివిధ సబ్జెక్టుల సమాచారం

- ఒక చారిత్రక ప్రదేశాన్ని సందర్శించుట అనే ప్రాజెక్టు కృత్యానికి ప్రణాళిక రూపకల్పన చేయుట.
- **సబ్జెక్టు :** భూగోళం (Geography) చరిత్ర (History) భాష (Language).
- **భాషా నైపుణ్యాలు :** వినడం, మాట్లాడటం చదవడం, రాయడం, విశ్లేషించడం మరియు విమర్శనాత్మక ఆలోచన.

అభ్యాసకులు జట్లుగా దగ్గరల్లో ఉన్న పర్యాటక ప్రదేశ సందర్శనకు ప్రణాళిక తయారు చేసుకోవడం వాహనం ఏర్పాటు, బస్సు లేదా రైలు టికెట్లు, హోటల్ గెస్ట్‌హౌస్‌కు సంబంధించి ప్రణాళిక తయారు చేసుకొని సిద్ధం కావాలి. ఈ ఏర్పాట్లు విద్యార్థులు చేసుకోవడానికి ఉపాధ్యాయుడు సహాయం చేయాలి. మార్గదర్శకత్వం వహించాలి.

ఉపాధ్యాయుడు ఈ కింది వాటిని గమనించి నమోదు చేస్తారు.

- భౌగోళిక ప్రదేశం / దర్శనీయ ప్రదేశం
- శీతోష్ణస్థితి, వాతావరణం
- నిర్మాణాలు (Arthitecture) కళలు మరియు సౌందర్యము
- దర్శనీయ ప్రదేశంలో మాట్లాడే భాష
- ప్రకటన బల్లలు / సంకేత బోర్డులు / సైన్ బోర్డులపై లభించే సమాచారం

చెత్త బుట్టలు (dust bins), పచ్చదనం (greenary) పబ్లిక్ టాయిలెట్లు / వాష్ రూములు మొదలగునవి.

విహారయాత్ర తర్వాత అభ్యాసకులు / విద్యార్థులు తాము రాసుకున్న వివరాలు జట్లతో పంచుకోవడం పంచుకొన్న వారి అనుభవాలను నివేదిక / వ్యాఖ్యానం లేదా కథరూపంలో రాయడం.

**ఆంగ్లభాషను పరిచయం చేయడానికి**

**ఉపాధ్యాయుని రేఖారాణి చేసిన ప్రయత్నం**

ఉపాధ్యాయుని రేఖావాణి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని నాసిక్ పూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒకటో తరగతి రెండో తరగతి బోధిస్తుంది. తమ మాతృభాషలో ఇంగ్లీషులో మాట్లాడగల ఆత్మ విశ్వాసాన్ని నమ్మకాన్ని పిల్లలలో కల్పించింది. ఆమె తన పిల్లలను మాతృభాష మరియు ఆంగ్లంలో గేయాలు లయబద్ధంగా, అర్థవంతంగా పాడే విధంగా తీర్చిదిద్దింది. ఆమె ఒక కాగితంపై వస్తువుల పేర్లను పెద్ద పెద్ద అక్షరాల్లో రాస్తుంది వాటిని గోడలపై అతికిస్తుంది. తద్వారా పిల్లలు వస్తువుల పేర్లను గమనిస్తారు మరియు వాటిని ఉపయోగిస్తారు.

ఎలా ఉన్నారు? బాగున్నారా?
నేను మీ పెన్నును తీసుకోవచ్చా?
నేను టాయిలెట్‌కు వెళ్ళనా?
మీ బ్యాగు ఖరీదు ఎంత?
మీరు బల్బ్ స్విచ్ ఆఫ్ చేయడండి.
మీరు నన్ను క్షమించాలి.
దయచేసి నిశ్శబ్దంగా ఉండండి మొ॥నవి.

ఆమె పిల్లలందర్నీ తరగతిగదిలో ఉండే వస్తువుల పేర్లను ఇంగ్లీషు హిందీలో రాయమనేది. Door, Windown, Table, Black Board, Root, Water Pot మొ॥నవి. ఇవి పూర్తి వాక్యాలలో 'ఈ పదాలు ఉపయోగించిరాసి ఉంటాయి. ఇది ఒక తలుపు. ఇవి కిటికీలు మొ॥నవి. "ఇది నా విద్యార్థులు పదాలు, పదబంధాలు అర్థాలు నేర్చుకోవటానికి సహాయం చేస్తుంది? ఉదాహరణకు 'నేను టాయిలెట్‌కు వెళ్ళనా? దీనిని పిల్లలు ఒక అభ్యర్థనగా అర్థం చేసుకుంటారు కాని వ్యాకరణ సూత్రాలను కాదు. పదాల అర్థం తెలిసిన తర్వాత వ్యాకరణాన్ని సొంతంగా అభివృద్ధి చేసుకోవచ్చు. ఇంగ్లీషులో వస్తువుల పేర్లు పరిసరాలలోని భాషను దాని వినియోగాన్ని చూడడానికి దోహదపడుతుంది.

## సుసంపన్న భాషా వాతావరణాన్ని సృష్టించడం
## (Creating language rich environment)

పిల్లలకు భాష బాగా రావాలంటే అర్థవంతమైన సందర్భాలలో భాషను బాగా ఉపయోగించాల్సి ఉంటుంది. ఇది ఎలా పని చేయాలో నేర్చుకోవడం, చేయడం ద్వారా నేర్చుకోవడం అని చెప్పవచ్చు. ఎవరైనా వీళ్ళలో దిగి ఈత అభ్యాసం చేస్తేనే ఈత నేర్చుకుంటారు. పిల్లలు తమ పరిసరాలలో తాము గమనించి గుర్తించిన కొత్త భాషకు సంబంధించిన పదాలను వినియోగించడానికి అవకాశం కల్పించాలి. పైన చర్చించిన సందర్భంలో భాష గురించిగానీ తెలియవని ఆ ఉపాధ్యాయినికి బాగా తెలుసు. కాని పిల్లలు వాటి భావం గ్రహించారని తెలుసు. ఒక సందర్భంలో భాసను అర్థవంతంగా ఉపయోగించడమే దీని ఉద్దేశ్యం. పదబంధాలను వాక్యాలను ఉపయోగించే ప్రక్రియలలో భాగంగా (మనం వాటిని భాషాభాగాలు అనిపిలవవచ్చు). పిల్లలు ఎలాంటి ఆందోళన లేకుండా నేర్చుకుంటున్నాము అని తెలియకుండానే భాషను నేర్చుకుంటారు. మరియు వారి సంభాషణలలో వాటిని యాదృచ్ఛికంగా వినియోగిస్తారు / ఉపయోగిస్తారు. ఇలాంటి సుసంపన్న పరిపుష్టి కలిగిన (input rich language envrionment) భాషా వాతావరణంలో పిల్లలు ఎక్కడ ఎక్కడ భాషను చూసినా, గమనించినా, పిల్లలు ఉపయోగించినా, భాష నేర్చుకోవడానికి సహకరిస్తుంది. భాషపై పట్టు, ప్రావీణ్యత పెరుగుతుంది / పెంపొందుతుంది. తరగతి గదిలో కేవలం సుసంపన్న భాషా వాతావరణానికి పరిపుష్టి సరిపోదు. పిల్లలు తమ తోటివారితో మరియు ఉపాధ్యాయులతో పరస్పం తప్పనిసరిగా మాట్లాడాలి. ఆ సందర్భంలో ఎక్కువ ప్రయోజనాల కొరకు భాషను ఉపయోగించడం అవసరం. ఉపాధ్యాయుడు భాష, పాఠ్యపుస్తకాలు, అనుబంధ సామగ్రి ముద్రిత సామగ్రి కూడ పిల్లలు పరస్పర సంభాషణల కొరకు మద్ధతు లభించేలా చూడాలి. తోటి వారిలో పరస్పరం సంభాషించడం, ఉపాధ్యాయులు మరియు ఇతరులతో భాషను వినియోగించడం ద్వారా పిల్లలు భాషను వివిధ ఉద్దేశాల కోసం వినియోగించడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది పిల్లలు సందర్భాన్ని బట్టి భాషలో ప్రావీణ్యత పొందడానికి / నేర్చుకోవడానికి వీలు కల్పిస్తుంది.

పరస్పర భావ ప్రసార నైపుణ్యాలు (Basic Inter Personal Communication Skills BICS) మరియు జ్ఞానాత్మకంగా విస్తృత జ్ఞానాత్మక భాషా సమర్థత (Cognitively Advanced Langauges Proticiency CALP)ల గురించి అభ్యాసకులు అవగాహన కలిగి ఉండాలి. వివిధ సందర్భాలలో వినియోగించే భాషా నైపుణ్యాలను

BICS పెంపొందిస్తుంది. తోటి వారితో చర్చించే సందర్భంగా వాడే భాష దాని ద్వారా అభివృద్ధి చెందే నైపుణ్యాలు BICS కు సంబంధించినవి. సందర్భోచితంగా తక్కువగా ఉండి మరియు సందర్భోచితంగా వివిధ సన్నివేశాలలో భాషా సమర్థతతో ముడిపడి ఉన్న సందర్భాలలో CALP (Cognitively Advanced Language Protiency) ఉపయోగపడుతుంది. ఇది సాధారణంగా ప్రణాళిక లక్ష్యంగా నిర్వహించే పరిస్థితుల ద్వారానే సాధ్యమయింది.

**భాషాభ్యసన వ్యూహాలు**

**(Language Learning Strategies)**

- ఆహ్లాదకర తరగతి గది వాతావరణాన్ని సృష్టించడం మరియు పిల్లలందరూ పాల్గొనే విధంగా చూడడం.
- భాషాభ్యసనంలో పిల్లల దైనందిన జీవితం, సంస్కృతి, సమాజాన్ని అనుసంధానం చేయడం.
- జట్టుపని / బృందపని, అభిప్రాయాలు పంచుకోవడం వంటి కార్యకలాపాలను / కృత్యాలు రూపొందించి తరగతి గదిలో వినియోగించడం.
- చదవడం ఇద్దరిద్దరు జతగా / జట్టుగా చదవడానికి మరియు చదవగలిగే బృందాలను అభివృద్ధి చేయడానికి తరగతి గది గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం.
- భాషానైపుణ్యాలనైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం బోధించడానికి పాత్ర పోషణ (Role Play) కథలు చెప్పడం వంటి వ్యూహాలు ఉపయోగించాలి.
- దైనందిన జీవితంలో జరిగే సంఘటనపై అర్థవంతంగా ప్రతిస్పందించడం.
- ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా వనరులు ICT వనరులను తరగతి గదిలో ఉపయోగించుట.

## చర్చించి ప్రతిస్పందించడం

- ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో పాఠశాలో సమృద్ధిగా ఉండే భాషా వాతావరణాన్ని ఎలా సృష్టించ గలడు?
- పిల్లల్లో సందర్భాను గుణంగా BICS మరియు CALP ఉపాధ్యాయుడు ఏ విధంగా ప్రోత్సహించగలడు?

ఈ కరదీపికలో ప్రారంభ అక్షరాస్యత నుండి ప్రాథమికోన్నతదశ వరకూ విభిన్న అంశాలను ఇందులో పొందు పరచారు. ఇందుకోసం విద్యార్థులు వయస్సు, స్థాయి ఆ తగిన విధంగా పరస్పర చర్చలు సందర్భాలు సృష్టించి పొందుపరిచారు.

ప్రారంభ సంవత్సరాలలో బాలలకు భాషను నేర్పించుట – నేర్చుకొనుట (ఒకటో తరగతి)

## కవిత పేరు – గాలిపటం

## కవి – ప్రమోద్‌శర్మ

**పరిచయం :** గాలిపటం ఒక ఆసక్తికరమైన కవిత గేయ పంక్తులలో వాక్యాలలో లయ మరియు గాలి పటాన్ని ఎగుర వేయటానికి చూపే ఆసక్తి దాగి ఉన్నట్లు మనకు అవగాహన అవుతుంది. ఈ కవితను ప్రయోగ్ శక్లా రచించారు. వీరి రచనలు వీరి రచనలు మరిఅయు ఇతర బాల సాహిత్య రచయితల కవితా సంకలనాలను కూడ చదవడం. పిల్లలకు చదవడం (పఠనం) రాయడం (లేఖనం) నేర్పించడానికి బోధనాభ్యసనంలో కవితలను వినియోగించండి.




## ప్రణాళిక

ఒక కవితలో అల్లినటువంటి భావము మరియు లయలో ఒక రకమైన మార్పు ఉంటుందని మనకు తెలుసు. సంగీతం, ధ్వని మరియు అర్థంలో అలంకరించబడ్డ కవిత పాఠకులకు రెండు స్థాయిలలో ప్రభావితం చేస్తుంది.

పిల్లలతో కలిసి కవితలను సాకుట, వినుట, వాటి ధ్వనులను లయ యొక్క ఆనందాన్ని ఆస్వాదించే ప్రయత్నం తరగతి గదులలో మనం చేయాలి. అంతే కాకుండా కవితలలోని భావాలు పిల్లలు తమ నిజ జీవిత అనుభవాలు, ప్రతిబింబాలుగా భావించాలి. గాలిపటాన్ని ఎగురవేసే విషయంలో పిల్లల అనుభవాలను చర్చిద్దాం.

## మొదటి రోజు

- కవిత హావ భావాలతో లయ బద్ధంగా పాడాలి.
- పిల్లలతో కలిసి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఉత్సాహంతో మరియు మావభావాలతో కవితను పాడాలి.
- కవితలోని పదాలు ("సర్ ... సర్ ... సర్ ... సర్) నుండి వెలువడే ధ్వనులను పిల్లలు అవధానంలో వినే విధంగా, ఏకాగ్రతను మరల్చే విధంగా ఉపాధ్యాయుడు చూడాలి.
- పిల్లలు ఈ ధ్వనులను ఆస్వాదించి, అనుభవించడానికి లీనమవడానికి సమయం ఇవ్వాలి.
- లే కవితలలో అయితే ధ్వనులు గొప్పగా ఉంటాయో అటువంటి కవితలు మనస్సును ఉద్రూత లూగిస్తాయని మనకందరికీ తెలుసు.

## రెండవ రోజు

రెండవ రోజు తరగతి గది కృత్య ప్రణాళిక తయారు చేయడానికి శ్రద్ధ వహించవలసి ఉంటుంది.

- మీరు కృత్య ప్రణాళిక తయారు చేసే సమయంలో ఈ కింది విషయాలలో స్పష్టత అవసరం.
- మీరు పిల్లలు వారి మనోభావాలు చెప్పడానికి / వ్యక్తీకరించడానికి, రాయడానికి స్వాతంత్ర్యాన్ని ఇస్తున్నారు.
- చదవడానికి, రాయడానికి మరియు అభివక్తీకరించడంలో పాలు పంచుకుంటున్న పిల్లల ఆనందాన్ని మీరు గమనిస్తున్నారు. అలా చేయడం వలన మీరు ఎంతో కొంత వాళ్ళను వాళ్ళు స్వంతంగా ప్రదర్శించుకోవడానికి యోగ్యులుగా తయారు చేస్తున్నారు.
- తర్వాత కవితను లయతో సరియైన విరామంతో, మరియు గతితో పాడండి.
- గాలి పటాన్ని ఎగురవేయుట గురించి చర్చించండి.
- గాలి పటానికి సంబంధించిన సందర్భాలు / సంఘటన మరియు కథలను వినిపించండి. పిల్లల ద్వారా కూడ వినండి.
- పిల్లలతో పాటు గాలిపటాన్ని ఎగుర వేయండి. మరియు గాలి పటాల యుద్ధాల / పోటీల మీద ఒక కథను రూపొందించండి.

(రెండవరోజు కోసం ఇది సరిపోతుంది. అలా మీరే ఈ నిర్ణయాన్ని తీసుకోవచ్చు, కానీ నిర్ణయం తీసుకొనేటప్పుడు ఒక లక్ష్యాన్ని ఒక లక్ష్యాన్ని చేరుకొనేలా జాగ్రత్త పడండి. మరియు ఆ కవిత పట్ల ఇంకా ఏదో చేయాలనే ఉత్సాహాన్ని కలిగి ఉండండి.

## మూడరోజు

మళ్ళీ కవితను చదవండి. ముందురోజు కృత్యాలను మళ్ళీ నిర్వహించండి. ఆ కవితా పంక్తులను

చదువుతూ ఉంటే గాలిలో తేలిపోతున్నట్లు అనిపిస్తుంది. పదాలను మళ్ళీ మళ్ళీ పలకడం వల్ల ఇటువంటి భావన బలంగా ఉంటుంది. అందువల్ల కవితను సరియైన ఆరోహణ, అవరోహణ క్రమంలో చదవాలి. ఫర్‌న గాలిలో ఎగిరిపోయే వాటి విషయాలలో పిల్లలతో చర్చించాలి.

**ఉదాహరణ :**

- ఓడ యొక్క గాలిని చీల్చుకొని ఆకాశంలో ఎగురుట – ఎటువంటి ధ్వని వస్తుందో పిల్లలచేత ఊహింపజేయాలి.
- ధ్వనుల ఆధారంగా ఒక కొత్త ప్రాసతో కూడిన కవితను తయారు చేయవచ్చు. పక్షులు ఆకారంలో ఎగురుట. చెట్లు గాలికి ఊగిసలాడుట. "సయ్, సయ్" అను కొన్ని ఇతర ధ్వనులను ఊహించమని చెప్పాలి. మీరు కూడ కొన్ని ఉదాహరణలు రాయవచ్చు.

## యుద్ధానికి బద్ధపడ్డ గాలిపడటం

ఈ పంక్తులను గూర్చి చర్చిద్దాం.

ఇప్పుడు రెండవరోజు తయారు చేసిన కథ రూపు రేఖలను పూర్తి చేద్దాం. గాలి పటాలకు పేర్లు పెడదాం. మరియు బొమ్మలను తయారు చేద్దాం. కొన్ని విషయాలు గురించి మాట్లాడుకొందాం. ఎలాంటి విషయాలంటే ఉదాహరణకు ఒక వేళ మనం మైదానంలో నిలబడి కాని ఇంటి కప్పుపైన నిలబడి కాని గాలిపటాన్ని, ఎగురవేస్తూ వుంటే గాలిపటం తెగిపోయి ఎక్కడెక్కడో పడవచ్చు. దొంగిలించిన గాలిపటానికి ఏమి పేరు పెట్టవచ్చు అని పిల్లలను అడగవచ్చు. ఎలాగంటే –

ఉదాహరణ : బహుమతి గాలిపటం, గెలిచిన గాలిపటం మొదలగుపేర్లు. మీరు రెండు ప్రక్కకు మళ్ళవచ్చు. ఏవైనా కొత్తకృత్యాలు చేసే ముందు మొట్టమొదటి కవితలను తప్పకుండా పలికించండి. ఇప్పుడు మనం పిల్లలతో కలిసి గాలిపటాన్ని గూడ తయారు చేయవచ్చు. తరగతి గదిలో గాలిపటం తయారు చేయడానికి కావలసిన వస్తువులు, పరికరాల జాబితా చేద్దాం. కర్రముక్క, దారము, తోక, గాలిపటం తయారీకి ఉపయోగించే కాగితం మొదలైనవి. ఈ జాబితాను / సూచీని తరగతి గది గోడలపై వ్రేలాడ దీయండి ... ఈ కృత్యాన్ని తరగతి గదిలో అందరితో చేయించడానికి వీలుకాకపోవచ్చు. మీరు కొంతమంది పిల్లలకు అవకాశం ఇవ్వండి. సూచీలో గాలిపటం తయారుచేయు విద్యార్థుల సమూహం పేర్లనుర రాయండి. ఈ విద్యార్థులు తయారు చేస్తుండగా మిగిలిన విద్యార్థులకు పరిశీలించే అవకాశం కల్పించండి. తర్వాత పిల్లలను వివిధ సమూహాలుగా విభజించి కృత్యాలు తయారు చేసే అవకాశాలు కల్పించండి.

గాలి పటం తయారు చేసిన తర్వాత తయారు చేసిన సమూహానికి ఎగురవేసే అవకాశం కల్పించడానికి ఇష్టపడతారు. తెలుసుకునే ప్రయత్నం కూడ జేస్తారు. రాయాలని ఉత్సాహం చూపుతున్న అలాంటి విద్యార్థులకు సహకరించండి / సహాయం చేయండి.

ఒకవేళ పిల్లలు ఎవరిగాలి పటాన్ని వారే తయారు చేస్తుంటే, వారి స్నేహితులకు గాని, బంధువులకు గాని గాలిపటం మీదనే ఒక లేఖ రాయమని చెప్పండి / సూచించండి.

- పిల్లలందరూ ఏయే ఆటలు ఆడతారో వాటి సూచీని / జాబితా తయారు చేసి దాన్ని తరగతి గదిలో వ్రేలాడే విధంగా చేయవచ్చు.

ఈ కృత్యాన్ని విస్తరింప చేయడానికి "బర్కా" పుస్తక మాలకాని గాలి పటం మీద గాని చర్చించండి. ఒకటి తయారు చేయడం కూడ నేర్చుకుంటున్నామన్న విషయాన్ని పిల్లలకు తెలియజేయాలి.

## భాషాబోధన ఉద్దేశ్యాలు - అభ్యసన ఫలితాలు

ఉపాధ్యాయ శిక్షకులు భాషా శిక్షణ / అభ్యసన ఉద్దేశ్యాలు / లక్ష్యాలు మరియు వాటి సోపానాలు భాష నేర్చుకోవడం వల్ల కలిగే అభ్యసన ఫలితాల గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది. దీనివల్ల వారు తరగతి గదిలోని కృత్యాలను ఎంతో ప్రభావవంతంగా తీర్చిదిద్దుకోగలుగుతారు. అప్పుడే విద్యార్థి వాటి సందర్భాలను ఆ భాషా నైపుణ్యాల అవసరాన్ని అధ్యాపకులకు వివిధ రకాలైన పాఠాలు మరియు పాఠ్య ప్రణాళికలను తెలుసుకోవడానికి సహాయకారిగా ఉపయోగపడతాయి. ఉపాధ్యాయులు తదనుగుణంగా తరగతి గది ప్రక్రియను ప్రణాళికను తయారు చేయవలసిన అవసరం ఉంటుంది.

భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు, అభ్యసన ఫలితాలను సాధనకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఇతర భాషా శిక్షణ అభ్యసన లక్ష్యాలు, నైపుణ్యాలు మరియు సామర్థ్యాల చేత ఆవిరింపబడి ఉంటాయి. చేతికి మనం ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది. ఈ లక్ష్యాలలోని/ఉద్దేశ్యాలలోని నేర్పుతో కూడిన వికసిత రూపాన్ని జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం-20005 ద్వారా చూడవచ్చు. అభ్యసన ఫలితాలు, వాటి లక్ష్యాలను / ఉద్దేశ్యాలను సామర్థ్యాలతో కూడి శిక్షణగా మార్పు తెస్తుంది. www.ncert.nic.in లో అభ్యసన ఫలితాలను సందర్శించవచ్చు.

ఇప్పుడు తరగతి గదిలో బోధించే ప్రణాళిక తయారీకి పాఠంలోని ఒక భాగాన్ని తీసుకుందాం. ఇది 6వ తరగతి ఇంగ్లీషు పాఠ్యపుస్తకం Honey suckle లోని మొదటి పాఠం "Who did home work?" అనే పాఠం.

| | | |
|---|---|---|
| 1 | చదవడానికి ముందు<br>(Pre-Reading) | • పిల్లలు ఇంటిపని (Home work) చేయడం గురించి జట్లుగాను, సమూహాలుగానూ చర్చిస్తారు. మరియు పూర్తి తరగతిలో భాగస్వాములై చర్చిస్తారు.<br>• ఉపాధ్యాయుడు ఇంటిపని (Home work) గురించి Text book, NROER లేదా ఏదైనా ఇతర QR Code నుండి Audio Clip వినిపించవచ్చు. |
| 2 | చదివే సమయంలో<br>(While Reading) | • ఉపాధ్యాయుడు ఒక మాదిరి పాఠాన్ని (model lesson) స్పష్టమైన స్వరముతో స్పష్టోచ్చారణతో చదవవచ్చు. |

| | | |
|---|---|---|
| | | • తరగతిని జట్లుగా, సమూహాలుగా విభజించి ఒకరి తర్వాత మరోజట్టు / సమూహాన్ని చదివించవచ్చు. ఉపాధ్యాయుడు పిల్లలకు అర్థం చేయించడంతో పాటు విసంకేతికం (De code) కూడ చేసే విధంగా సహకరిస్తాడు. విద్యార్థులు పదాల అర్థాన్ని పదాల ఉచ్చారణను గురించి అడిగితే ఉపాధ్యాయుడు సహాయాన్ని అందించి దోషరహిత ఉచ్చారణలను, సందర్భాను గుణమైన అర్థాన్ని తెలియజేస్తాడు. అంతేకాకుండా వారు నిఘంటువు (dictionary) ఉపయోగించడం, సందర్భసహితమైన అర్థాన్ని వెతకడం మొ॥నవి అలవాటు చేయించాలి. |
| 3 | చదివిన తర్వాత (After Reading) చదివిన తర్వాత కలిగించే అవగాహన | • సమూహాలుగా, జట్లుగా విద్యార్థులు పాఠ్యపుస్తకాన్ని చదివిన తర్వాత ప్రశ్నలు వేయటానికి / ప్రశ్నించడానికి సన్నద్ధులను చేయాలి. మొదట సమూహాలను మౌఖికంగా ప్రశ్నించాలి. ఎందుకంటే ఉపాధ్యాయుడు ప్రశ్నలడుగుతూ విద్యార్థులను వేరువేరుగా రాయమని చెబుతాడు. |
| 3(అ) | భాషకు సంబంధించిన కృత్యం | • ఉపాధ్యాయుడు పాఠ్యబోధనలో ముందుకు సాగిపోతూ మరికొన్ని ప్రశ్నలు వేస్తాడు.<br>• ఇది చదివిన మరియు పాఠ్యసామగ్రి భాషకు సంబంధించిన పదజాలం 1 వ్యాకరణాంశాలకు సంబంధించిన కృత్యాలు.<br>• ఇదే సందర్భంగా పిల్లలను ఖాళీలు పూరించుట మరియు పదాలను వెదకమని చెప్పవచ్చు. ఈ విధంగా చేయడం వలన విద్యార్థులు పాఠము చదవవలసి వచ్చి మళ్ళీ పాఠాన్ని చదవగలగుతాడు. |
| 3(ఆ) | వినుట మరియు చెప్పుట (Listening and Speaking) | • ఉపాధ్యాయుడు ఇప్పుడు (NROERE) నుండి ఏదైనా కథను ఆడియో తెరిచి వినమని చెప్పవచ్చు. మరియు కొన్ని ప్రశ్నలకు సమాధానం / జవాబు ఇవ్వవచ్చు లేదా దిగువ తెలిపిన విధంగా ఏదైనా విధానాన్ని పాటించవచ్చు.<br>• కథను మళ్ళీ సంక్షిప్తంగా వినిపించవచ్చు.<br>• ఏదైనా ఇతర భాష లేదా మాతృభాషలో నైనా కథను వినిపించవచ్చు. |

| | | |
|---|---|---|
| 3(ఇ) | చెప్పుట (భాషణం) | • మొదట మూడు లేక నాలుగు సమూహాలుగా విభజించిన విద్యార్థుల అభిప్రాయ సేకరణ చేసి, అభిప్రాయ వ్యక్తీకరణ చేపడతారు మరియు ఎలా మాట్లాడాలి? అనే దాన్ని గురించి చర్చిస్తారు?<br>• తర్వాత ఇంటిపని (Home work) గురించి వారు ఎలా భావిస్తున్నారో కూడ చెబుతారు. |
| 3(ఇ) | రాయుట (లేఖనం) | • పిల్లలు / విద్యార్థులు ఇంటి పని గురించి వారి అభిప్రాయాన్ని తెలియపరుస్తారు. అభిప్రాయాలు ఎలా సేకరించాలో, ఎలా రాయాలో గురించి ఉపాధ్యాయుడు తెలియపరుస్తాడు. మొదట విద్యార్థులు ముసాయిదాగా రాస్తారు. తర్వాత వ్యాసాన్ని / విషయాన్ని సరిదిద్దుతారు / సంపాదకత్వం (editing) (ఎడిటింగ్) చేస్తారు. తర్వాత దానికి తుది రూపునిస్తారు. పిల్లలు / విద్యార్థులు దీనిని సమూహాలుగా కానీ, ఇంటిపనిగా కానీ పూర్తి చేస్తారు. |

## ముఖ్య విషయమ నిపుణుల కోసం (కీ రిసోర్స్‌పర్సన్ల) విధివిధానాలు / మార్గదర్శకాలు

- ఏదైనా తరగతి అభ్యసన ఫలితాల ఆధారంగా తోటి ఉపాధ్యాయులతో ఈ విధంగా చర్చించండి.
- ఏదైనా అభ్యసన ఫలితాన్ని పొందడానికి ఒక విద్యా ప్రమాణాన్ని ఉదాహరణగా ఇవ్వండి.
- చదవడం / పఠనం లేదా ఏదైనా ఇతర భాషా నైపుణ్యాలు అభివృద్ధి చేయడానికి ఒక ఆలోచించమనాలి. అది తరగతికి ఉపయోగకరంగా ఉండాలి.

**చర్చనీయాంశాలు**

1. పాఠశాల లేదా ఇంటిలో పిల్లలకు అదనపు పని ఇవ్వడం వల్ల అదనపు భారం పడుతుందా? మీరు భాషాబోధన ద్వారా విద్యార్థులలో ఎలా ఆనందాన్ని పంచవచ్చు? చర్చించండి.
2. ఏదైనా ఒక పాఠాన్ని ఎంపిక చేసుకుని చదవడానికి / పఠనానికి ముందు ప్రణాళిక తయారు చేయండి.

## సామర్థ్యాల అభివృద్ధికి ప్రత్యేక కృత్యాలు

భాషా నైపుణ్యాలు / సామర్థ్యాలైన వినుట (శ్రవణం) చెప్పుట (భాషణం) రాయుట (లేఖనం), పదజాలం మరియు వ్యాకరణాంశాలు ఏ విధంగా నేర్పించవచ్చునో చూద్దాం.

## శ్రవణం (వినుట) భాషణం (మాట్లాడుట)

Practice Home Work అనే పాఠం ఆధారంగా శ్రవణం మరియు భాషణం Honeysuckle ఆరవ తరగతి ఆంగ్ల పుస్తకం.

| విద్యా ప్రమాణాలు (Academic Standards) | అభ్యసన ఫలితాలు (Learning Outcomes) |
|---|---|
| • వినుట / శ్రవణ నైపుణ్యం అలవాటు / అభివృద్ధి చేయడం కొరకు విద్యార్థులు టివీ, రేడియో సమాచారం వినే విధంగా అవగాహన కల్పించాలి. టివీ, రేడియోలను వనరులు (రిసోర్సెస్)గా ఉపయోగించవచ్చు. | • విద్యార్థులు / పిల్లలు పాత్రధారణ (రోల్ ప్లే) సమూహ చర్చ (గ్రూప్ డిస్కషన్) వాద వివాదములు (డిబేట్లు, డిస్కషన్స్)లో పాల్గొనుట మొ॥నవి. ఆంగ్ల కృత్యాలలో పాల్గొనుట. |
| • ఇంగ్లీషు సినిమాలు, ధారావాహికలు, విద్యా విషయిక సమాచారాన్ని ప్రసారం చేసే టివీ చానళ్ళు ఉపశీర్షికలతో (సబ్‌టైటిల్స్)తో చూడటం, వినడం దృశ్య, శ్రవ్య వనరులు (ఆడియో విజువల్ ఎయిడ్స్), ఆడియో పుస్తకాలు (టాకింగ్ బుక్స్) ఉపాధ్యాయులు అందించిన విద్యాసామగ్రి చదవడం, అర్థం చేసుకుని సమాధానం ఇవ్వడం. | • కవితలు, పాటలు, హాస్యోక్తులు (జోక్స్) పద ప్రహేళికలు (రిడిల్స్) టంగ్ ట్విస్టర్లు మొదలగునవి వినిపించుట, మరియు అర్థం చేసుకొనుట. <br>• మౌఖిక సందేశం, ఆంగ్లంలో ఫోన్‌లో మాట్లాడుతూ సమాధానాలిచ్చుట నుండి ఇంగ్లీషులోనికి, ఇంగ్లీషు నుండి మాతృభాషలోకి అనువదించి పంపుట. |
| • వ్యక్తిగతంగా చర్చలో పాల్గొంటూ తన గురించి ఇతరుల గురించి పరిచయం చేయుట పాత్ర పోషణ (రోల్ ప్లే)లో పాల్గొనుట ప్రసిద్ధ వ్యక్తుల ఉపన్యాసాలను వినిపించుట. | • తరగతి పాఠశాల, ప్రార్థన మందిరాలు, రైల్వే స్టేషన్ మొదలైన సాముదాయిక ప్రదేశాలలో (కమ్యూనిటీ ప్లేస్) ఉన్న / ప్రదర్శించిన సూచనలు లేదా ప్రకటనకు సమాధానమిచ్చుట / స్పందించుట. |

| శ్రవణ నైపుణ్యాభివృద్ధికి కృత్యం | Activity for development of listening skill |
|---|---|

**సమూహ ఉక్తలేఖనం / జట్టు ఉక్తలేఖనం (గ్రూప్ డిక్టేషన్)**

విద్యార్థులను / పిల్లలను నాలుగు లేదా ఐదు సమూహాలుగా విభజించండి. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హుడిడ్ ప్రాక్టీస్ హెూం వర్కు (who did practice home work) ఒక అంశాన్ని చదువుతారు. మరియు ఇప్పటివరకు చదివించిన దాన్ని పూర్తి ఏకాగ్రతతో వినడానికి స్పష్టమైన / సమగ్రమైన / సవివరంగా సూచనలు ఇస్తారు. తర్వాత పిల్లలు వాటిని జ్ఞప్తికి / స్మరణకు తెచ్చుకొమ్మని మరియు రాసుకొమ్మని చెబుతారు. ఐదు నిమిషాలు సమయమిచ్చి వాటిని గుర్తుచేసుకొని మరియు రాయడానికి అనుమతిస్తారు. ఒక్కసారి పిల్లలు ఆ విధంగా చేసిన తర్వాత మళ్ళీ పాఠం వినమని చెప్పాలి. పిల్లలు రాసినది మూలపాఠానికి దగ్గరగా ఉండవచ్చు.

పాట్రిక్ ఎప్పుడూ ఇంటిపని (హోం వర్కు) చేయలేదు. ఆ అబ్బాయి ఆ విషయాన్ని చాల 'విసుగుగా' ( ) చెబుతాడు. అంతే కాకుండా ఆ పిల్లవాడు, హాకీ, బాస్కెట్ బాల్ ఆడుతారు. ఉపాధ్యాయుడు పాట్రిక్‌ను పాట్రిక్! "నువ్వు హోం వర్క్" చేసావా? లేదా? నేర్చుకోవాలని ఉందా? లేదా? అని ఉపాధ్యాయుడు అడుగుతాడు. మరియు పాట్రిక్‌ను అప్పుడప్పుడు అజ్ఞాని / తెలివితక్కువ వాడుగా భావిస్తాడు. ఇది వాస్తవం కాబట్టి ఉపాధ్యాయుడు పాట్రిక్‌కు ఇంటిపని చేయడం ఇష్టం లేదని గ్రహిస్తాడు.

ఇక్కడ ఉక్తలేఖనానికి (డిక్టేషన్)కు సంబంధించి ఒక ఉదాహరణ ఇవ్వడమైనది. కానీ విద్యార్థి వయసు, అభిరుచినిబట్టి ఉక్తలేఖనానికి అనేక పద్ధతులను ఉపయోగించవచ్చును.

## భాషణం (చెప్పుట)

### పాత్ర పోషణ (Role Play)

తల్లి తండ్రి మరియు శిక్షకుని ద్వారా Home work (ఇంటిపని) చూస్తే అవకాశాన్ని అధ్యాపకుడు కల్పిస్తాడు. ముగ్గురి విద్యార్థులతో సమూహం ఏర్పాటు చేసి విద్యార్థులందరికీ అభినయం చేయవలసి పాత్రలు సంభాషణలకు సంబంధించిన ఫొటో కాపీలను అందిస్తాడు.

### పాత్రలు

**సంరక్షకుడు-1 :** ఇంటిపని (హోం వర్కు) చేయడం చాలా అవసరం.

**సంరక్షకుడు-2 :** అవును! ఇంటిపని (హోం వర్కు) అవసరమే, కానీ మరీ ఎక్కువ ఉండకూడదని అనిపిస్తుంది. పిల్లలకు ఆడుకోవడానికి కూడ కొంత సమయం అవసరం.

**ఉపాధ్యాయుడు** - ఇంటిపని (హోం వర్కు) విద్యార్థులు పాఠాన్ని పునఃపరిశీలన / పురభ్యాసం మరియు జ్ఞప్తికి/ గుర్తుకు తెచ్చుకునే విధంగా తయారు చేస్తుంది. ఇది తరగతి గదిలో బోధించిన విషయాన్ని చక్కగా అవగాహన అర్థం చేసుకోవడానికి సహాయం చేస్తుంది. మరియు లేఖన నైపుణ్యాన్ని రాసే కళను పెంపొందిస్తుంది. అభివృద్ధి చేస్తుంది.

## ముఖ్య విషయ నిపుణులు (కీ రిసోర్స్‌పర్సన్) కొరకు విధి విధానాలు

- శ్రవణ కౌశలాన్ని / వినే నైపుణ్యాన్ని వికసింపచేయుట. ఉపాధ్యాయులు ఒక పరిచ్ఛేదాన్ని పేరాను ఉక్తలేఖనంగా (డిక్టేషన్)గా ఇవ్వవచ్చును. ఉపాధ్యాయుడు ఒక పేరా ఆదర్శపఠనం (మోడల్ రీడింగ్) చేస్తారు. విద్యార్థులు వింటారు. విన్న పేరాను పిల్లలు మళ్ళీ రాయడానికి ప్రయత్నిస్తారు. తరగతి గదిలో ఇటువంటి కృత్యాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో శ్రవణ నైపుణ్యాలను / వినే సామర్థ్యాలను అభివృద్ధి చేయవచ్చు.
- ఇటువంటి కార్యకలాపాలను విద్యార్థులలో సమూహాలను / గ్రూపులలో చర్చించడానికి ప్రోత్సహించడం ఇందులోని ప్రత్యేకత విశేషం.

## చదవడం / పఠనం

పఠనం / చదవడం ఒక సంవాదాత్మక ప్రక్రియ. ఈ ప్రక్రియ పాఠకుడు మరియు పాఠానికి మధ్య నడుస్తుంది. దీని ఫలితంగా పాఠం పాఠకునికి అర్థవంతంగా అవగాహన అవుతుంది. పాఠంలో అక్షరాలు, పదాలు, వాక్యాలు, మరియు పేరాలు ఉండడం వల్ల అర్థం (encode) అవుతుంది. ఇది అర్థాన్ని గ్రహించే / అవగాహన చేసుకునే ప్రక్రియ. పాఠకుడు ఈ విషయాన్ని నిర్ధారించుకోవడానికి జ్ఞానం, కౌశలం మరియు వ్యూహాలను ఉపయోగించాలి. కాబట్టి పఠనం ఒక ప్రతిస్పందనాత్మక (ఇంటరాక్టివ్) ప్రక్రియ నిర్మాణాత్మక ప్రక్రియ (కన్స్ట్రక్టివ్ ప్రొసెస్) అని చెప్పవచ్చును. పాఠకులు మరియు పాఠానికి మధ్య జరిగిన ప్రతిస్పందన / చర్చ పాఠకులు వారి జ్ఞానార్జన మరియు అనుభవాల ఆధారంగా అర్థం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది. వ్యక్తి పెరిగి పెద్ద అవుతూ తన చుట్టూ సమాజంలో కలుస్తూ / ప్రతిస్పందిస్తూ ఉంటారు. అలా అతడు ప్రపంచం పట్ల ఒక దృక్పథాన్ని / దృష్టి కోణాన్ని అలవరచుకుంటారు. అందువల్ల ప్రతి విద్యార్థి అంతఃక్రియ ( ) ప్రతి పాఠంతో పాటు వేరువేరుగా ఉంటుంది. మరియు ప్రతి విద్యార్థి తన పూర్వ జ్ఞానం ఆధారంగా అర్థం చేసుకుంటాడు / బోధపరచుకుంటాడు.

| విద్యా ప్రమాణాలు (Academic Standards) | అభ్యసన ఫలితాలు (Learning Outcomes) |
|---|---|
| • విద్యార్థులను జట్లుగా / సమూహాలుగా వ్యక్తిగత కృత్యాలకు అవకాశం కల్పించి ఆ దిశగా ప్రోత్సహించాలి.<br>• గద్యం కవిత / పద్యం, నాటకం, నాటికలను మొదలైన వివిధ సాహితీ ప్రక్రియలను అర్థం చేసుకోవడానికి మరియు ప్రశంసించడానికి వివిధ రకాలైన పాఠ్య సామగ్రిని చదవాలి.<br>• చదివిన వాటి ఆధారంగా ప్రశ్నలు వేయాలి. | • ఆంగ్లంలో వివిధ రకాలైన పఠన సామగ్రిని చదివే సామర్థ్యం / శక్తి విద్యార్థులు కలిగి ఉంటారు. ప్రధాన విషయం, పాత్రలు, ఆలోచనలు సంఘనల క్రమం తెలుసుకోగలిగి ఉంటారు. వ్యక్తిగత అనుభవంతో సంబంధాన్ని ఏర్పరచు కోగలిగి ఉంటారు. |
| • సమాలోచనలతో కూడిన నిర్ణయాలు కోసం పాఠంలోని నిర్ణయాలను చదువుతారు / చర్చిస్తారు. | • ప్రకటనల బల్ల (నోటీసు బోర్డు) వార్తాపత్రిక, పట్టికలు చార్టులు, రేఖా చిత్రాలు మరియు చిత్రాలు మొదలగు వాటి ద్వారా చదువుతారు.<br>• పరిచిత మరియు అపరచిత పాఠ్య సామగ్రి చదివి విభిన్నమైన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారు. |

## పఠన సమయంలో / చదివే సమయంలో అంతర్నిర్మితమైన అవగాహన దృక్పథం

తప్పు / ఒప్పు ప్రశ్నలు, జతపరిచే ప్రశ్నలు బహుళైచ్ఛిక ప్రశ్నలు, లఘు సమాధాన ప్రశ్నలు, ఖాళీను భర్తీ చేసే ప్రశ్నలు, పదాలతో సంబంధమున్న ప్రశ్నలు పట్టికను పూర్తి చేసే ప్రశ్నలు అడుగుట ద్వారా విద్యార్థులకు చదవడంలో అవగాహన చేయించవచ్చును. అవగాహన సూచనలను, ముఖ్య విషయాలను గుర్తించడం పాఠం గురించి వ్యాఖ్యానించడం, మరియు ముగింపును తీసుకురావడం మొదలగు వాటి ద్వారా చేయవచ్చును. మంచిపరీక్షా పద్ధతులు, మరియు ప్రశ్నాంశాలు రూపకల్పన చేయడం ఒక కళ. కాబట్టి ఉపాధ్యాయుడు ఇలాంటి ప్రశ్నలను గురించి ఆలోచించి తయారు చేయడానికి సమయాన్ని వెచ్చించాలి.

## ముఖ్య విషయనిపుణుల కొరకు (కీ రిసోర్సు పర్సన్స్) కృత్యాలు

1. విద్యార్థులు అర్థం చేసుకకుంటూ చదవడంలో ఎందుకు ఇబ్బంది పడుతున్నారు? కారణాల జాబితా తయారు చెయ్యండి? సాధ్యమైనన్ని పరిష్కారాలు సూచించండి?

## రాయడం / లేఖనం

లేఖనం మన ఆలోచనలను వ్యక్తీకరించడానికి మరియు పాఠకుల దగ్గరకు మన ఆలోచనలను చేర్చడానికి సహాయపడుతుంది. లేఖన ప్రక్రియ కాగితం మీదగానీ, పలకమీద గానీ రాయడం మొదలైన వెంటనే సమాప్తమయ్యేది కాదు. ఈ ప్రరకియలో ప్రణాళిక/ యోజన, ప్రారూపణ /.......... సంశోధన / సంస్కరణ, సంపాదకీయం / పరిష్కరణ మరియు పునర్లేఖనం మొదలైనవి కలిసి ఉంటాయి. లేఖన ప్రక్రియలో విద్యార్థులను తీర్చిదిద్దాలంటు మొదట ఉపాధ్యాయులుగా వనం లేఖన ప్రక్రియ గురించి పూర్తిగా అవగాహన చేసుకోవాలి. లేఖనం ఉద్దేశ్యం అభిప్రాయాల వ్యక్తీకరణతో పాటు పాఠకులకు సందేశాన్ని చేరవేయడం, లిఖితభాష, మౌఖిక భాష వలె కాక భిన్నంగా ఉంటుంది. రచయిత రాసేటప్పుడు మంచి దస్తూరితో రాయడం, దోష రహితంగా రాయడం, వ్యాకరణ సహిత పదాలను వినియోగిస్తూ సరైన విరామ చిహ్నాలు పాటిస్తూ కొన్ని ఔపచారిక పద్ధతులను దృష్టిలో ఉంచుకోవలసి ఉంటుంది.

| విద్యా ప్రమాణాలు (Academic Standards) | అభ్యసన ఫలితాలు (Learning Outcomes) |
|---|---|
| • విద్యార్థులను జట్లుగా, సమూహాలుగా వ్యక్తిగత రూపంలో అవకాశాన్ని కల్పించి ఆదిశగా ప్రోత్సహించాలి.<br>• వివిధ రకాలైన లేఖన ప్రక్రియల సందర్భాలను తెలియజేయుట. ఉదా: సందేశం నోటీసులు, లేఖలు, నివేదికలు (Reports) జీవిత చరిత్రలు (Bio-graphics), డైరీ, యాత్రా కథనాలు (travelogues). | • మౌఖిక, ముద్రిత, దృవ్య సంకేతాల ఆధారంగా పేరా గ్రాఫ్లు / అనుచ్ఛేదాల ముసాయిదాలు (draft) రాయండి. సంశోధించండి.<br>• ఆంగ్లం ముద్రితాంశాలలో సరైన ప్రారంభం, కొనసాగింపు, ముగింపు పట్ల దృష్టి సారించుట, ముద్రణ దోష రహితులుగా ఉండునట్లు చేయటం, సత్సంబంధ రూపంలో రామాయణ సందేశాం, ఆహ్వానం లఘున్యాసం మరియు ఔపచారిక లేఖ. |

| | |
|---|---|
| • ఇంగ్లీషు పట్టికలో విరామ చిహ్నాలు పాటిస్తూ సరైన ప్రారంభం, కొనసాగించుట ముగింపుతో పాటు ముసాయిదా (draft) తయారీ పరిష్కరణ (తప్పొప్పుల సవరణ) ఎడిటింగ్‌పై దృష్టి కేంద్రీ కరించుట. | |

**ఒక పుస్తక సమీక్ష రాద్దాం.**

తరగతి స్థాయిలో లేఖన కృత్యం ఏ విధంగా నిర్వహించవచ్చో ఇప్పుడు చూద్దాం రండి.

| | |
|---|---|
| లేఖనం అభిప్రాయ మధనానికి ముందు | ఈ సోపానములో చర్చ మరియు ఆలోచనలను ఆలోచన లేక దృశ్య మాధ్యమాలలో వ్యక్తీకరించుట ఉత్పన్నము చేయుట మిళితమై ఉంటుంది. ఇందులో లేఖన ఉద్దేశ్యం గురించి ఆలోచించుట కూడ కలిసి ఉంటుంది.<br>ఉదాహరణకు ఆహ్వాన పత్రము ఒక మిత్రునికి రాసిన లేఖను పోల్చటంలో ఎక్కువ ఔపచారికమవుతుంది. |
| రాయడం (లేఖనం) | ఈ సోపానములో పరిచయానికి ఏర్పాట్లు చేయుట, సరైన భాషను ఎంపిక చేయుట / ఎన్నుకొనుట మరియు నిశ్చితరూపంలో లభించుట సంశోధన చేయుట కూడ ఈ ప్రక్రియలో ఒక భాగం. ఎందుకంటే రచయిత రచన ముగించిన తర్వాత ఏమి రాసాడో ఒకసారి ఆగి ఆలోచిస్తాడు. |
| పునస్సమీక్ష (Review) | ఈ ప్రక్రియలో మళ్ళీ చదివి సమీక్షించడం ఒక భాగం.<br>• నేను రాసి వాక్యాలు మళ్ళీ క్రమబద్ధీకరించవలసి ఉన్నదా?<br>• నేనేదైతే ఒక అంశాన్ని రాయడం మరచిపోయానా?<br>• ఇందులో పునశ్చరణ జరిగిందా?<br>• నేను ఏదైనా ఒక అంశాన్ని / విషయాన్ని వదిలి వేసానా? |

నేను శ్రేష్మఐన పదజాలం లేదా ఉదాహరణలతో ఏ విషయాన్నైనా వ్యక్తీకరించగలమా?

| | |
|---|---|
| సంపాదకీయం (Editorial) | ఇక్కడ రచయిత రాసిన అంశం సరిగా ఉందా? విరామ చిహ్నాలు, అక్షర దోషాలు, వ్యాకరణం మొదలగునవి పరీక్షించుకొని రాసిన విషయంలో తప్పొప్పులు సరిచూసుకుంటాడు. ఈ స్థాయిలో జాగ్రత్తగా అంతిమ పరిశోధన చేస్తారు. |
| పునర్లేఖనం (Re-Writing) | అంతిమ ముసాయిదా రాయాలి. రాసిన అంశానికి తుదిరూపు నివ్వడం. |

- సంగీత పాఠాల కొరకు అదనపు తరగతులు నిర్వహించమని కోరుతూ ప్రిన్సిపల్‌కు లేఖ రాయడం.
- ఈ లేఖలో రాసిన పదజాలం, ఆలోచనలు వ్యక్తీకరించడం, వ్యాకరణం, విరామ చిహ్నాలను మదించడం చేయవచ్చు.
- మదింపు కోసం పాఠ్యపుస్తకేతర ప్రశ్నలు తయారు చేయడం అవసరం.
- సృజనాత్మకంగా బహుళ సమాధానాలు వచ్చే ప్రశ్నల ద్వారా విద్యార్థులు సందర్భోచితంగా రాస్తారు. సోదాహరణంగా సందర్భోచితంగా రాసే విధంగా అభివృద్ధి చెందుతారు.

## వైవిధ్యభరితమైన / సృజనాత్మక ప్రశ్నలు

వైవిధ్యభరితమైన ప్రశ్నలు పిల్లలు విభిన్న కోణాలలో ఆలోచించడానికి ప్రత్యామ్నాయ సందర్భాలను సృష్టించడానికి తోడ్పడతాయి. వైవిధ్యభరిత ప్రశ్న అనేది నిర్దిష్ట సమాధానం లేని ప్రశ్న. ఇది ఒక నిర్దిష్ట అంశం గురించి ప్రధానంగా ఆలోచించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇటువంటి ప్రశ్నలు ప్రత్యేక అవసరాలు (special needs) లింగం (gender) మొదలగు సాధారణ సమస్యలను కూడ పరిష్కరిస్తాయి. పాఠ్యపుస్తకాలలో ఆలోచింప చేసే ప్రశ్నలు, విస్తృతమైన పఠన గ్రంథాలు ఆలోచనా ధోరణి అభివృద్ధి పరచడానికి దోహద పడుతుంది.

వైవిధ్యభరితమైన ప్రశ్నలను రూపొందించేటప్పుడు అభ్యసన ఫలితాల డాక్యుమెంట్ నుండి ప్రత్యేక అవసరాలు (CWSN) కలిగిన పిల్లల అవసరాలను తీర్చడం కొరకు దిగువ పేర్కొన్న తప్పనిసంరిగా ఆచరించే వాటి గురించి ఉండే శీర్షికలను ఉపయోగించవచ్చు.

| క్ర.సం. | వీరి కొరకు | వ్యూహాలు |
|---|---|---|
| 1 | దృష్టి లోపం కలిగిన పిల్లలు (Low Vision Children) | • రంగు చాక్ పీసులు, స్కెచ్ పెన్నులు మొదలైనవి ఉపయోగించవచ్చు.<br>• నల్లబల్లపై పెద్ద అక్షరాలతో రాయడం, ముందు వరుసలో కిటికీల దగ్గర కూర్చోబెట్టడం. |
| 2 | వినికిడి లోపం ఉన్న పిల్లలకు (Hearing impairment children) | • వినికిడి లోపం ఉన్న పిల్లలు టీచర్ దగ్గర కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలి.<br>• ఉపాధ్యాయుడు బిగ్గరగా, స్పష్టంగా మధ్యమధ్యలో ఆపుతూ మాట్లాడాలి.<br>• విద్యార్థి అర్థం చేసుకోలేకపోతే మరొకసారి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పునరుక్తి చేయాలి. |

| క్ర.సం. | వీరి కొరకు | వ్యూహాలు |
|---|---|---|
| 3 | మానసిక వికలాంగులు మేధో వైకల్యం గల పిల్లలు (Mentally retarded children) | • మానసిక వికలాంగ పిల్లలు అనర్గళంగా మాట్లాడలేరు. మాట్లాడడంలో ఇబ్బందులు పడతారు. కన్ను – చేయి సమన్వయం కుదరక లేఖనం గుండ్రంగా ఉండదు. ఉపాధ్యాయులు ఇలాంటి పిల్లల సూచనార్థక భాషను అర్థం చేసుకోవడంలో సహనం, సృజనాత్మకత ప్రదర్శిస్తూ, ఉపాధ్యాయులు తగిన వ్యూహాలను రూపొందించుకోవచ్చు. వారు సహోద్యోగులను సంప్రదించాలి. DESGN, NCERT ని కూడ సంప్రదించవచ్చు. |
| 4 | ప్రతిభావంతులైన పిల్లలు (High achiever children) | • ఇలాంటి పిల్లలకు వైవిధ్యభరితమైన ఆలోచనలు చేసే విధంగా కృత్యాలు రూపొందించాలి. ఈ పిల్లలు వినడానికి మరియు మాట్లాడటానికి క్లిష్టమైన జ్ఞానాత్మక స్థాయికి అనుగుణంగా పుస్తకాలు అందించాలి. |

## పదజాలం

పదజాల అభ్యసనం భాషాభ్యసనంలో తొలిదశ. పదజాలాన్ని పొందడం జీవితాంతం కొనసాగే ప్రక్రియ కూడ. పదజాలం విస్తృతంగా ఉండవచ్చు (పదాలసంఖ్య) మరియు పలు అర్థాలు కలిగి ఉండవచ్చు. ఒక పదానికి బహుళ అర్థాలు ఉండవచ్చు (పదాల సంఖ్య). పదజాలం పరిధి పిల్లలలో స్థిరంగా ఉండాలంటే కొత్తపదాలకు అర్థాలు మాత్రమే ఇస్తే సరిపోదు. సందర్భోచితంగా ఒక కొత్త పదానికి అర్థాన్ని పిల్లలు గ్రహిస్తే అవగాహనా స్థాయి గణనీయంగా పెరుగుతుంది.

- ఒక పదం గురించి ఐదు, ఆరు వాక్యాలు చెప్పడం ద్వారా అర్థాన్ని గ్రహించేలా చేయడం.
- వాక్యాన్ని తిరిగి చదవడం మరియు ఆయా సందర్భాలపై / పరిస్థితులపై ప్రతిస్పందించడం.
- సులభంగా ఊహించడానికి సూచనలు ఇవ్వడం దీనివల్ల పిల్లలు సందర్భానికి అన్వయించుకొని సొంతంగా భావాన్ని గ్రహిస్తారు. పదం యొక్క అభినయం ద్వారా, చిత్రం చూడటం ద్వారా ఆపదం యొక్క అర్థాన్ని గ్రహిస్తారు. పదాన్ని, శబ్దాన్ని పోల్చుకుంటారు.

## అభ్యసన ఫలితాలు – పదజాలం (4వ తరగతి)

| బోధనాభ్యసన ప్రక్రియలు (Teaching Learning Process) | అభ్యసన ఫలితాలు (Learning Outcomes) |
|---|---|
| • (ప్రారంభం నుండి ముగింపు) 'పుట్టుక నుండి చావు' వంటి పదబంధాలను గుర్తించుట. | • సరళమైన గళ్ళ నుడి కట్టులను (Cross word puzzles) పరిష్కరించుట, గొలుసుకట్టు పదాలు (అంత్యాక్షరి) రాయగలగడం. |

| బోధనాభ్యసన ప్రక్రియలు (Teaching Learning Process) | అభ్యసన ఫలితాలు (Learning Outcomes) |
|---|---|
| • అక్షరక్రమాన్ని అర్థాన్ని తెలుసుకోవడానికి నిఘంటువును వినియోగించడం.<br>• పదాలు/పదబంధాలు/వాక్యాలు చిన్న పేరాలు తెలిసిన మరియు తెలియని విషయాల ఉక్తలేఖనం.<br>• సందర్భోచితంగా ఆంగ్ల పదజాలం అభివృద్ధి చేయడం.<br>• సందర్భానుసారంగా అపరచిత పదాలకు అర్థం తెలుసుకోవడం. | • సందర్భాన్ని బట్టి చదవడం ద్వారా తెలియని పదాల అర్థాన్ని తెలుసుకోవడం / రాబట్టడం.<br>• సంక్షిప్తం పేరాలు 7 లేక 8 వాక్యాలు రాయడం / ఉక్తలేఖనం (dictation) రాయడం.<br>• అక్షరక్రమాన్ని మరియు అర్థాన్ని తెలుసుకోవడానికి నిఘంటువు ఉపయోగించడం. |

**ఉదాహరణ / దృష్టాంతము-4**

కార్డు / కాగితం / చార్టు ముక్కలమీద కింది పదాలను రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| Moon | Break | Fall | Rain | Light | Water |

పై గళ్ళలోని పదాలను రెండింటిని కలిసి కొత్త పదాలను తయారు చేయమని పిల్లలకు చెప్పండి. నూతన పదజాలాన్ని దిగువ వ్యూహాలు అనుసరించి మరింత బలోపేతం చేయవచ్చు.

- అప్పటికప్పుడే నిర్వహించే కృత్యాలు (బొమ్మలు గీయడం, వీడియో చూడడం, హస్తకళలు (handicrafts).
- పదాలు విడివిడిగా రాయకుండా పదబంధాలు మరియు వాక్యాల రూపంలో రాయడం.

**వ్యాకరణం (Grammar)** : 'వ్యాకరణం' అనే 'పదం' విన్న వెంటనే 'కష్టం' 'విసుగు' 'చిరాకు' కలుగుతుంది. 'లిపి' లేని భాషలకు 'వ్యాకరణం' ఉండదని కొందరి భావన. లిపి లేని మౌఖికంగా ప్రాచుర్యంలో ఉన్న ప్రతి భాషలోనూ వ్యాకరణం అంతర్లీనంగా ఉంటుందని ప్రఖ్యాత భాషావేత్తల పరిశోధనల ఫలితం. సందర్భోచితంగా వ్యాకరణం ప్రాయోగిక వ్యాకరణబోధన పద్ధతిలో (functional grammar teaching method) లో వ్యాకరణబోధన తరగతి గదులలో ఉత్తమంగా బోధించవచ్చు. భాష మాట్లాడే, రాసే సందర్భంలో తప్పులు దొర్లితే ఒత్తిడి లేని పద్ధతిలో పెద్దలు / ఉపాధ్యాయులు తప్పులు / దోషాలు సరిచెయ్యాలి. లేదా భాషను పరిసరాల ద్వారా వినడం, చదవడం వల్ల విద్యార్థులే స్వయంగా సరిదిద్దుకోవడం జరుగుతుంది. పిల్లలకు సరైన అవగాహన కల్పించడానికి అర్థవంతమైన భాషాభ్యసన సందర్భాలు సృష్టించడం ఉపాధ్యాయులు కర్తవ్యం. అర్థవంతమైన సందర్భాలు అమూర్తభావనల అవగాహనకు తోడ్పడతాయి.

**దృష్టాంతం/ఉదాహరణ :5**

ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలు (Direct and indiret speech) బోధన కోసం, నివేదించే భావన

విద్యార్థులందరికీ తెలిసే ఉంటుంది. అయినప్పటికీ వారు నేర్చుకోవడంలో ఇబ్బందులెదుర్కొంటూ ఉంటారు. ఎందుకంటే వారు వ్యాకరణ నియమాల ద్వారా ఆలోచిస్తారు. ఈ దిగువ పేర్కొన్న కృత్యం ద్వారా ఆ భావన బోధించడం అనేది ఒక మెరుగైన, అనుసరణీయ విధానం.

**కృత్యం :-**

ముగ్గురు పిల్లల్ని పిలవండి. వారు తరగతిలో మిగతా పిల్లలకు అభిముఖంగా / ఎదురుగా కూర్చోమని చెప్పండి. ఇద్దరు పిల్లల ఒకవైపు కూర్చుంటారు. మూడవ వారు వారి నుండి కాకుండా కొద్దిగా దూరంగా కూర్చుంటారు.

(ఒకటో విద్యార్థి మూడో విద్యార్థి దగ్గరు వెళతాడు) మొదటి విద్యార్థి మూడో విద్యార్థిలో "సైకిల్ అమ్మేశారా?" అని "నేను అడిగితే, ఇంకా దాని గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పాడు. దిగువ పేర్కొన్న వ్యూహాల ద్వారా ఉపాధ్యాయుడు విద్యార్థులు చేస్తున్న తప్పులను సరిదిద్దవచ్చు.

- చిన్నచిన్న విషయాల ద్వారా భావనలు ఏర్పడే విధంగా అభ్యాసం కల్పించాలి.
- పిల్లలు ప్రతిస్పందించే విధంగా / ప్రతిబింబించేలా ప్రోత్సహించడం.
- 'ఆ శబ్దం / ధ్వని సరిగా ఉందా' అని పిల్లలను అడగడం.
- కొత్త / నూతన వ్యాకరణ భావనను ఈ కింది వ్యూహాల ద్వారా బలోపేతం చేయవచ్చు.
- సందర్భోచిత వాక్య ప్రయోగాల ద్వారా భావనలు వివరిస్తే వ్యాకరణాంశాలు పిల్లలు సులభంగా నేర్చుకోగలుగుతారు.
- పిల్లలు నేపథ్యానికి / వాతావరణానికి సంబంధించిన అధిక స్థాయి గల సాహిత్యాంశం ఎంపిక చేసుకోవడం.

సందర్భోచితంగా వ్యాకరణాన్ని బోధించడం వల్ల పిల్లలు వాస్తవమైన భావనలు నేర్చుకుంటారు

| బోధనాభ్యసన ప్రక్రియలు (Teaching Learning Process) | అభ్యసన ఫలితాలు (Learning Outcomes) |
|---|---|
| • ప్రత్యేక సందర్భాల ద్వారా వ్యాకరణాంశాలను విషయానుగుణంగా అర్థం చేసుకుంటారు. మరియు సందర్భానుసారంగా నామవాచకం (Noun) సర్వనామం (Pronoun) క్రియ (Verb) కాలాలు (tenses) వచనాలు ( ) విశేషణం (adjective) మొదలగు భాషా భాగాలను (parts of speech) గురించి అర్థం చేసుకుంటారు. | • దోషరహితంగా, సరైన విధంగా రాయగలుగుతూ, మాట్లాడ గలుగుతూ వ్యాకరణాంశాలను ఉపయోగిస్తారు.<br>(నామవాచకం, సర్వనామం క్రియా విశేషణం (adverbs) వచనాలు మొదలైన భాసా భావాలను వినియోగిస్తారు). |

| బోధనాభ్యసన ప్రక్రియలు (Teaching Learning Process) | అభ్యసన ఫలితాలు (Learning Outcomes) |
|---|---|
| | • ఆంగ్లం (బెయిలీ మరియు బధిరుల (learning impaired) సంకేతభాష సహాయంతో చూడడం వినడం ద్వారా అంధులు, బధిరులు దోషరహిత వాక్య నిర్మాణాలు చేయగలరు. |

## దృష్టాంతం / ఉదాహరణ-6

పాఠం పేరు : సాహసిబిత్తో 'రిమ్‌ఝుమ్'

హిందీ భాష 3వ తరగతి పాఠ్యపుస్తకంలో ఒక పంజాబి జానపద కథ ఉంది. ఈ కథపేరు "సాహసి బిత్తో' : ఈ మహిళ ఏ విధంగా తన తెలివితేటలు, సమయస్ఫూర్తి, నిర్భయత్వం ద్వారా సమస్యలను ఎదుర్కొని, కాపాడుకొన్నదో తెలియజేస్తుంది. 'కథ' అనే సాహిత్య ప్రక్రియలో ఉన్న ఈ పాఠం విద్యార్థులు / పిల్లలో భాషా సామర్థ్యాల అభివృద్ధి, భాషా స్థితి మరియు భాషా నైపుణ్యాలను అర్థం చేసుకోవడం, పొందడం మరియు విభిన్న సందర్భాలలో భాషా ప్రయోజనం మరియు సామాజిక ఒప్పందాల పట్ల సున్నితత్వంతో (sensitivity) అల్లుకున్న అనేక అవకాశాలను కలిగి ఉంది. అసలు కథాకథనం, కథ చెప్పడం ఒక కళ. కథ చెప్పే వ్యక్తి 'ఊహ' హావభావాలు మరియు స్వర మార్పులలో హెచ్చుతగ్గులు కథ వింటున్న విద్యార్థులు కథకునితో తాదాత్మ్యం పొందే విధంగా ఉండాలి. కథలోని సంఘటనలు శ్రోతలు తమకు అతి సమీపంలో జరుగుతున్నట్లుగా అనుభూతి చెందాలి. భావించాలి. మరియు కథలో లీనమవ్వాలి / మమేకమవ్వాలి.

## చర్చనీయాంశాలు / ఆలోచనీయాంశాలు

- ఇప్పటివరకూ మీరు విన్న చదివిన కథలలో (ప్రత్యేకాంశాలు) ఏమైనా గమనించారా?
- కథలో కన్పిస్తున్న భాషాశైలి ఎలా ఉంది? ఏయేసామాజిక ఒప్పందాలతో కూడి ఉంది?

ఇప్పుడు మనం మీతా అనే ఉపాధ్యాయిని (Teacher) తరగతికి వెళదామా!

### తరగతి ప్రారంభం

మీతా తరగతి గదిలోకి ప్రవేశించగానే రోజులాగానే పిల్లలందరితో వారి గురించీ వారి ఆనాటి దినచర్య గురించీ మాట్లాడటం ప్రారంభించింది. ఇది పూర్తిగా వ్యక్తిగత మాటామంతీ కార్యక్రమం మోహిత్ జ్వరం తగ్గింఅదా? మందు తీసుకున్నాడా? రేష్మ నిన్న స్కూల్ నుండి ఇంటికి వెళ్ళి ఏం చేసింది? పిల్లలూ మీరందరూ ఏయే పుస్తకాలు చదివారు? ఈరోజు మన తరగతి గ్రంథాలయంలోకి మరిన్ని పుస్తకాలను తెప్పిస్తున్నాం. ఎవరికైనా రెహనా పోగొట్టుకున్న పెన్సిల్ దొరికిందా? మొదలగు సంభాషణలు సాగాయి. పిల్లలు కూడ తమకు తెలిసిన విషయాలు తెలిపారు. మొహిత్‌కు జ్వరం తగ్గింది. మందులు వాడుతున్నాడు. వర్షములో తడిసిన మా పుస్తకాలు ఎండలో పెట్టాం. ఈ రోజు గ్రంథాలయానికి ఏమేమి పుస్తకాలు కొత్తవి

నచ్చాయి మేడమ్. అందులో కథల పుస్తకాలు ఉన్నాయా? అదిగో పెన్సిల్ మేడమ్. అక్కడ 'తలుపు వద్ద పడి ఉన్నది పిల్లలు తమకు తెలిసిన విషయాలు ఇలా చెప్ప సాగారు. ఎలుక బట్టలు కొరికింది. చిన్నతమ్ముడు సంచి నుండి పుస్తకం తీసుకున్నాడు మొదలగునవి. నందిని తరగతిలోని అందరి దృష్టి తన వైపు మరలే విధంగా తన అనుభవాన్ని ఇలా చెప్పింది. నిన్న నేను దారిలో చాల పొడవైన పామును చూశారు. మీతా మరియు తరగతిలోని పిల్లలందరూ ఆసక్తిగా వింటున్నారు. తర్వాత ఏమయిందో అని అందరూ పాము గురించి మాట్లాడటం మొదలు పెట్టినారు. నీవు పాముని చూసి భయపడ్డావా? పాము తనంతట తానే వెళ్ళిపోయిందా? లేక నీవు తరిమేశేనా? పాము పారి పోవడంలో నీకు ఎవరైనా సహాయం చేశారా? మొదలగునవి. మీతా బోర్డ్ / నల్లబల్లపై నందిని గురించి రాసింది.

'నేను దారిలో చాల పొడవైన పామును చూశాను'.

ఉపాధ్యాయిని మీతా తాను నల్లబల్లపై రాసిన వాక్యాన్ని పిల్లలందరినీ చదవమని చెప్పింది. ఏ పిల్లలయితే చదవలేకపోతున్నారో వారికి చదవడంలో మీతా సహాయం చేసింది. మీరు వేలు పెట్టి వాక్యాన్ని ఇపుడు మీరు వాక్యాన్ని చదవండి. అని పిల్లలతో చెప్పింది. పిల్లలతో జరిగిన ఈ అనధికారి మాటా మంతిని "ఈ రోజు మాట" అని కూడ పిలవవచ్చు. దీనివల్ల పిల్లలో చెప్పడం-వినడం మరియు చదవడం-రాయడం బాగా అలవుడుతుంది. దానితో పాటు వారు తరగతి గదిలో సహజ సిద్ధంగా తమ ఆవాలు తెలిపే అవకాశాలు మరియు ధైర్యంగా తమ మాటలను తమకు తెలిసిన భాషలో తెలిపే అవకాశం కలుగుతుంది. ఇతరుల మాటలను ధైర్యంగా వినే తమ అనుభవాలను పంచుకొనే తరగతి ప్రక్రియలలో తనను జోడించుటలో చర్చా గోష్టులలో క్రియాశీలంగా పాల్గొనుటలో సహాయం చేస్తుంది. పిల్లలకు తమ భావాలు క్రమపద్ధతిలో చెప్పే అవకాశాలు లభిస్తాయి. పిల్లలతో పాటు ఉపాధ్యాయులు కూడి చర్చలో పాల్గొని తన అనుభవాలు పంచుకోవాలి.

**భాష నేర్చుకునే - నేర్పే క్రమంలో మదింపు / మూల్యాంకనం :**

మీతా ఏమి చూసిందంటే ...?

- తరగతి లోని పిల్లలందరూ నందినికి పాము కనబడిన విషయంప ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. ఇది వారికి ఆసక్తి గల అంశం.
- నందిని అత్యధిక ఆత్మ విశ్వాసంతో తన అనుభవం చెబుతున్నది. ఆవిడ చెప్పే శైలిలో భావ వ్యక్తీకరణ నైపుణ్యము ఉన్నది.
- మోహన్ చాల తక్కువ శబ్దంతో అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తున్నాడు. మాట చెప్పేటప్పుడు చూపు కిందికి ఉంటుంది.

ఝునియా తన మాండలిక భాషలో చెప్పింది. మాకొండలో పాము జొరబడ్డ, మాయమ్మ పాముం జూసి భయ పళ్ళా (మా ఇంట్లోకి పాము వచ్చింది. పామును జూసి నేను భయపడలేదు) తన భాషలో ఆత్మ విశ్వాసంతో చెప్పింది. ప్రామాణిక తెలుగులో మాట్లాడడానికి భయపడింది! అడిగింది.

## కథ చెప్పండి

మీతా టీచర్ నందిని మాటతో మాట జోడిస్తూ చెప్పింది. “మీకు తెలుసా ఒకసారి బిత్తో ముందు కూడ ఇలాంటి సమస్యే వచ్చింది. కాని ఆవిడ్ పోరాటము పాములో కాదు సింహముతో మీకు తెలుసా? ఆవిడ సింహాన్ని ఎలా ఎదుర్కొందో?” ఇప్పటి వరకూ పిల్లల మనసులో “బిత్తో ఎవరు?” ఆవిడకు ఏం చేసింది!” అప్పుడే ముదిత మాట వినిపించింది. హు! సింహము బిత్తోను ఏదో చేయడం కాదు. బిత్తోనే సింహాన్ని ఏదో చేసింది. అర్థమైందా రోహిత్. మీరు బిత్తో కథ చెప్పండి. తరగతిలో పిల్లలందరూ అడగడం మొదలు పెట్టారు. మీతా “సాహసి బిత్తో” కథను పూర్తి భావావేశంతో తనదైన శైలిలో చెప్పడం ప్రారంభించింది.

ఈ కథ పంజాబ్‌ది. పంజాబ్‌లోని ఒక ఊరిలో ఒక రైతు తన కుటుంబంతో ఉండేవారు. ఆ రైతుకి ఇద్దరు సంతానం బబిలీ మరియు జీత. తన భార్య బిత్తో! కథ విన్న తర్వాత మీతా పిల్లలతో కథను గురించి చర్చించింది.

- మీకు బిత్తో మాట్లాడిన ఏ మాట అంటే ఎక్కువగా ఇష్టం మరియు ఎందుకు?
- సింహం బిత్తోని రాక్షసి అని ఎందుకు అనుకుంది?
- సింహం అయితే పరిగెత్తి పారిపోయింది కానా తోడేలుకు ఏమై ఉంటుంది?
- ఒకవేళ కథలో సింహం స్థానంలో ఏనుగు ఉన్నట్లయితే బిత్తో ఎలా ఎదుర్కొనేది?
- ఒకవేళ బిత్తో స్థానంలో నీవు ఉంటే సింహాన్ని ఎలా ఎదుర్కొనే వాడిని?
- నీవు ఎప్పుడైనా ఏదైనా ఉపాయంతో సమస్యను పరిష్కరించావా? ఎలా?
- ఒకవేళ బిత్తో కథను నీవు మీ నాయనమ్మకు చెప్పాల్సివస్తే ఎలా చెపుతావు? నీ భాషలో కథ చెప్పు.

మీతా తరగతి గదిలో పిల్లలతో కథ గురించి చర్చించడానికి పిల్లలలో తార్కిక శక్తి, ఊహా శక్తి అంచనా వేయుట, తన అనుభవాలు జోడించే అవకాశాలు ఉన్న ప్రశ్నలు ఎంచుకొన్నది. ఇది అవసరం కూడా! మీతా ప్రశ్నలలో కనబడే అంశాల పరిధి ఏమంటే పిల్లల కథ పాత్రలు మరియు సంఘటనల గురించి తమ ప్రతిస్పందన లేదా అభిప్రాయం తెలుపగలిగేవి. సంభాషణలలో ప్రశ్నల స్వరూపం మరియు దిశ నిశ్చయించుటలో పిల్లల జవాబులు ప్రతిస్పందనలు ప్రముఖపాత్ర నిర్వహిస్తాయి. పిల్లల సమాధానాలే నుండే తర్వాత ప్రశ్నలు వస్తాయి. పిల్లల భాషా వికాస సందర్భంలో వారికి తెలియపరచాల్సిన అంశాలు ఈ కిందివి ....

- వారు తెలిపిన విషయానికి ప్రాధాన్యత కలదు.
- వారు తమ అభిప్రాయాలు తమ భాషలో కూడ చెప్పవచ్చు.
- వారు తమ అభిప్రాయాలు తమ పద్ధతులలో తెలిపే స్వతంత్రం కలిగి ఉన్నారు.

శ్రద్ధగా వింటారు.

- వారి అభిప్రాయాలు ప్రతిస్పందనలు మిగతా పిల్లలతో వేరుగా ఉండవచ్చు.
- సరిగా చెప్పలేకపోతే వారికి దండన ఉండదు.
- వారికి అన్ని ప్రశ్నలకు జవాబులు తెలియాల్సిన అవసరం లేదు.
- వారు కూడ ఉపాధ్యాయినిని ప్రశ్నలు అడగవచ్చు.

**ఆలోచన అంశాలు :**

భాష నేర్చుకొనే – నేర్పే సందర్భంలో

- అనధికారిక మాటామంతీ – (ఈరోజు మాట) మరియు కథ చెప్పుట – వినుట ఏ ఉద్దేశాలను పూర్తి చేయుటలో సహాయ పడతాయి?
- మీతా యొక్క తరగతిలో ఏ విషయాలు మీకు ప్రత్యేకంగా అనిపించాయి? మరియు ఎందుకు?
- ప్రశ్నల స్వరూపం ఎందుకు ప్రాధాన్యత కలిగి ఉన్నది?

అసలు పిల్లలతో కలిసి సంభాషించడం మరియు కథ చెప్పుట – వినుట ద్వారా పిల్లలు వినుట – మాట్లాడుట అనే భాషా నైపుణ్యాలు పిల్లల్లో ఒకేసారి అభివృద్ధి చెందుతాయన్న విషయాన్ని మనందరం ఇక్కడ గుర్తించాలి. భాషా సామర్థ్యాలలో పరస్పరం సంబంధం ఉంటుంది. మరియు అది ఒక దాని మీద మరొకటి ప్రభావం చూపుతాయి. భాషా సామర్థ్యాలను ఏదో ఒక నిశ్చితక్రమంలో వృద్ధి చేయడం లేక వాటిని వేరు వేరు వర్గాలలో ఉంచుట సాధ్యం కాదు. ఎప్పుడయితే పిల్లలు ఇతర పిల్లలు లేక ఉపాధ్యాయురాలి మాటలను ధైర్యంగా వింటున్నారో అపుడు వారి ఆలోచనలు, ఆలోచనల వ్యక్తీకరణను (శబ్ద కూర్పు, వాక్య సంరచన, చెప్పే శైలి, హెచ్చు తగ్గులు, వేగం మొ॥నవి) కూడ దృష్టిలో పెట్టుకుంటారు. మంచి శ్రోత అవడం ప్రభావవంతమైన వక్తగా మారడంలో సహాయపడుతుంది. వినడం ఒక క్రియాశీల ప్రక్రియ. వినే సందర్భంలో 'మెదడులో నిరంతరం ఆలోచన చర్చలు జరుగుతూ ఉంటాయి'. మీతా కథ చెప్పే సందర్భంలో పిల్లల ఆలోచనలు ఇలా ఉండవచ్చు. సింహం రైతును ఎందుకు చంపలేదు? బిత్తో కూడ ఎంతో తెలివి గలది / నేను కూడ సింహాన్ని ఇలాగే ఎదుర్కొంటాను / సింహం ఎంత మూర్ఖురాలో కదా! మొదలగునవి సంభాషణ సందర్భంగా పిల్లలు అడిగిన ప్రశ్నలు. ఇవి వారి అవగాహనా సామర్థ్యాన్ని / శ్రవణ యోగ్యతను సూచిస్తున్నాయి. చివరకు పిల్లలు ఏమి వింటున్నారు మరియు ఏ అర్థంలో తీసుకొంటున్నారు. తరగతి లోని చాలమంది పిల్లలు లక్ష్యభాషను (Target language) కాకుండా తమ ఇంటి భాష / మాతృభాషలో / ప్రాంతీయ భాషలో మాట్లాడి ఉంటారు. ఉదాహరణకు అస్సామీ భాషా తరగతి గదిలో ఒక విద్యార్థి ప్రాంతంలోని మైనారిటీ భాషలైన ఖాసి లేదా సంథాల భాషలో మాట్లాడగలదు. మన ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం జిల్లాలో కర్ణాటక సరిహద్దు మండలాలలో పిల్లలు తమ మాతృభాష కన్నడంలో మాట్లాడగలరు. దీనిని

ఉపాధ్యాయులు సహకరించాలి / అంగీకరించాలి. ఈ విధంగా చేయడం వల్ల అతను లక్ష్య భాష నేర్చుకొనుటకు లక్ష్య భాషలో అనుసంధానించడానికి తోడ్పడుతుంది. పిల్లల మాతృభాష లక్ష్య భాషను సాధించడంలో, పొందడంలో సమాయపడుతుంది. ప్రభావం చూపుతుంది. మాతృభాషను తరగతి గదిలో లేకుండా చేస్తే అది పిల్లల అహాన్ని అంత మొందించడంతో సమానం. ఎందుకంటే భాష యొక్క ప్రశ్న అహానికి సంబంధించిన ప్రశ్న కూడ.

## కథ పేరు లేక శీర్షిక

ఏ కథ పేరు అయినా ఆ కథ ముఖ్య విషయం మరియు ముఖ్య సంఘటన సూచిస్తుంది. లేక ముఖ్య భావాన్ని సూచిస్తుంది. ఉపాధ్యాయిని మీతా సాహసి బిత్తో కథ శీర్షిక గురించి పిల్లలతో సంభాషణ ప్రారంభించింది. అడిగింది.

- ఈ కథకు 'సాహసి బిత్తో' అనే పేరు ఎందుకు పెట్టారు.
- ఒకవేళ రైలే సాహసం ప్రదర్శింప ఉంటే కథపేరు ఏమై ఉండేది?
- నీవైతే ఈ కథకు ఏ పేరు సూచిస్తావు?

కథకు పేరు పెట్టుట, శీర్షిక గురించి జరిగిన సంభాషణ పిల్లలకు కథలోని ముఖ్య సంఘటనలు, పాత్రల విశ్లేషణ చేయుట గురించి వారి గురించి ఆలోచింపచేసే అవకాశాలు కల్పిస్తుంది. కథకు తను సూచించిన పేరు ఇవ్వడం. పిల్లల తర్కశక్తి ఊహావక్తి పెంచుటలో సహాయపడుతుంది. భాషను సృజించుట ఉంటేనే ఉంది.

పిల్లలు సూచించిన పేరు
సాహసి బిత్తో
మరియు పిరికి సింహం
బిత్తో సమయస్ఫూర్తి
తెలివైన బిత్తో

**ఆలోచన-అంశాలు**

కథ యొక్క శీర్షిక ఏయే అంశాల ఆధారంగా ఉంటుంది? మరియు పిల్లలలో దీనికి సంబంధించిన అవగాహన కల్పించుటకు ఏయే పద్ధతులు అనుసరిస్తారు?

## విభిన్న శైలులలో కథ చెప్పడం

కథ ఆధారంగా అనేక రకాల కృత్యాల ద్వారా పిల్లల భాషాభివృద్ధికి అవకాశాలు కల్పించవచ్చు. ఏదైనా సంఘటనను గూర్చి కథను ముందుకు తీసుఉ వెళ్ళడం లేక కథ యొక్క ముగింపు మార్చుట ఇలాంటి కార్యాచరణే సాహసి బిత్తో కథకు సంబంధించిన స్థితిలో కూడ ప్రత్యేకతలు తెలియజేసి మీతా పిల్లలతో కథను తమ, తమ శైలిలో ముందుకు తీసుకు వెళ్ళమని మరియు కథ యొక్క ముగింపు మార్చమని చెప్పినది. ఉదాహరణకు :-

- ఒకవేళ రైతు సింహానికి ఆవును ఇస్తానని వాగ్దానం చేయకపోతే .....
- ఒకవేళ తోడేలుకు బిత్తో యొక్క నిజస్వరూపం తెలియకపోతే .....

- ఒకవేళ బిత్తో సింహాన్ని చూసి భయపెడితే ...?

పిల్లలు రాసిన కథ
ఒకవేళ బిత్తోకు తోడేలు వాస్తవం తెలియకపోతే
- అతడు భయపడి తోక ముడుచుకొని పారిపోయాడు.
- అతడు తన తోకను సింహంతో కట్టడు.

కథలో ఇంకా అనేక స్థానాల్లో ఇలాంటి సంఘటనలు ఉండవచ్చు. ఒకవేళ ఇలా కాకుంటే కథ ఎలాంటి ప్రత్యేక శైలిలో ముందుకు వెళ్ళవచ్చు. లేక ముగింపు జరగవచ్చు? కథలో ఇలాంటి అనేక స్థానాల్లో కథను ముందుకు నడపవచ్చు లేదా ముగించవచ్చు అని పిల్లలతో చెప్పవచ్చు. ఉన్నత తరగతులలో పెట్టతగిన కార్యాచరణ ఏమంటే కథ యొక్క ఒకటి రెండు సంఘటనలను మార్చవచ్చుగానీ వారికి తెలియజేయాల్సింది. ఏమంటే కథ యొక్క ముగింపు అదే విధంగా ఉండేలా కథను తయారు చేయాలి. కథ యొక్క ఒక పాత్రను మార్చి కూడ కొత్త పద్ధతిలో కథను కూర్చమని చెప్పవచ్చు. మనంఎన్నిసార్లు కథ చుట్టూ మార్పులు చేస్తామో అన్నిసార్లు ఆలోచనల్లో భాసయొక్క నిర్మాణం, ప్రయోగంలో కూడ మార్పు చోటు చేసుకుంటుంది. దీనివల్ల పిల్లలకు సూచనలకు అనుగుణంగా భాష యొక్క వివిధ రూపాలను రాసేలా లేక స్వప్రయోగించే అర్థవంతమైన అవకాశాలు లభిస్తాయి.

**భాష నేర్చుకొనే – నేర్పించే క్రమంలో మూల్యాంకనం / మదింపు మీతా ఏమి చూసిందంటే**

- ముదిత కాగితం మీద కథ రాయడం ప్రారంభించింది. కానీ త్వరగానే దానిని చెరిపేసింది, మరల తిరిగి రాయడం ప్రారంభించింది.
- జావేద్‌కు తోడేలు శబ్దం రాయడం రాలేదు కాబట్టి అతడు పుస్తకం చూసి 'తోడేలు' శబ్దం రాసాడు.
- మోహిత్ నెమ్మది నెమ్మదిగా అక్షరాలు కలిపి రాసే ప్రయత్నం చేస్తున్నాడు.
- 'ఝునియా' తన మాండలికంలోనే కథ రాసింది. చెప్పడంలో గల ఆత్మవిశ్వాసం రాయడంలోనూ కూడ కనిపంచింది.
- ఆదిత్య తనకు తెలిసిన అక్షరక్రమం / వర్ణక్రమం (సొంత అక్షరక్రమం)లో రాసాడు. అతనికి ఎద (ఎద్దు) కని (కాని) పొలం ఎండిపోద్ది మరియు నరికి (వారికి) భోజనం దొరకదు.

- పిల్లల ద్వారా కథనం నిర్మించే క్రమంలో కథను ముందుకు నడుపుట మరియు కథ యొక్క ముగింపు మార్చడం భాషాభివృద్ధిలో ఎలా సహాయం చేస్తుంది? ఇక్కడ భాషా సామర్థ్యాలు – చెప్పడం మరియు రాయడం వెంట వెంటనే జరుగుతున్నాయి.
- కథను ముందుకు తీసుకెళ్ళడానికి మౌఖికంగా చేసిన పని అనికి రాయడంలో సహాయ పడుతుంది.

## కథను చదువుట

చదవడం ఒక అర్థవంతమైన ప్రక్రియ. దీంట్లో పిల్లలు పాఠ్యవస్తువు నుండి తమ కొరకు అర్థాన్ని సృష్టించుకొంటారు. ఒకే పాఠ్య వస్తువు నుండి తమ కొరకు అర్థ నిర్మాణం చేస్తారు. ఒకే పాఠ్యవస్తువు వేరువేరు పిల్లలకు వేరువేరు అర్థాలను ఇవ్వగలదు. భావాన్ని బట్టి పాఠాన్ని చదవడం. అనేది అర్థం తెలుసుకొనుటకు సహాయపడుతుంది. మీతా మొదట 'సాహసి బిత్తో' కథలో ఉన్న బొమ్మలపై పిల్లలతో సంభాషణ ప్రారంభించింది. దీనికి రెండు కారణాలు కలవు. మొదటిది పిల్లలు 'సాహసిబిత్తో' పాఠం విని ఉన్నారు. కత గురించి జరిగిన కొంత సంభాసణ చదవడంలో సహాయపడుతుంది. రెండవది బొమ్మలు చదివేటప్పుడు ముద్రించి ఉన్న సామగ్రి గురించి అంచనా వేయడంలో సహాయపడుతుంది. బొమ్మల ఆధారంగా పిల్లలు ముద్రించి ఉన్న కథ చదివే ప్రయత్నం చేయగలరు. మీతా కథలో వేరు వేరు పేజీలలో ముద్రించి ఉన్న బొమ్మల వైపు పిల్లల దృష్టి మరల్చి సంభాషణ ప్రారంభించింది.

- మొదటి బొమ్మలో కథ యొక్క ఏ భావం ఉన్నది?
- బిత్తో మరియు రైతు మధ్య ఏ సంభాషణ జరుగుతూ ఉండవచ్చు.
- రెండవ బొమ్మలో కథ యొక్క ఏ భాగం ఉన్నది?
- బిత్తో చేతిలో ఏముంది? ఎందుకు?
- సింహం భయపడుతున్నట్లు అనిపిస్తుందా?

ఉపాధ్యాయిని మీతా పిల్లలకు కథ చదివి వినిపించడం ప్రారంభించింది. ఒక రైతు ఉండేవారు, అతని భార్య పేరు? 'బితో' పిల్లలందరూ ముక్త కంఠంలో ఉపాధ్యాయినిని అనుసరించి పలికారు. మంచిది! మరి కథలో 'బిత్తో' అనేది ఎక్కడ రాయబడినది? అని మీతా అడగడంతో పిల్లలందరూ 'బిత్తో' పదంపై వేలు ఉంచి చూపించారు. వారు ఇప్పటివరకూ బిత్తో పదంలో పరిచయం ఏర్పరచుకొని ఉన్నారు.

మీతా తర్వాత కథ చదవడం ప్రారంభించింది. పిల్లలు కూడ కథ చదివారు. చదివే సందర్భంలో తరగతిలోని పిల్లలు వేరువేరు స్థాయిలలో ఉంటారు. కొంతమంది పిల్లలు ఇపుడే అక్షరాలను కలిపి చదివే ప్రయత్నం చేస్తుంటే కొంతమంది నిదానంగా నెమ్మదిగా ముద్రించిన కథను చదువుతున్నారు. కొందరు ఒక్కొక్క అక్షరాన్ని అంచనా వేస్తూ చదువుతున్నారు. ముదిత కథ యొక్క ఒక వాక్యం! బిత్తోకు ఒక ఉపాయం తట్టెను' తను చెప్పింది, నీవు వెంటనే పొలానికి వెళ్ళి నా బిత్తో నీ ఆహారం కొరకు ఒక గుర్రం తీసుకు వస్తుందని గుర్రానికి చెప్పును ఈ విధంగా చదివింది.

బిత్తోకు ఒక ఉపాయం తట్టింది. "నీవు త్వరగా పొలానికి వెళ్ళి సింహంతో చెప్పు నా భార్య నీవు తినడానికి ఒక గుర్రం తెస్తున్నది" అని.

ముదిత కథలో ముద్రించిన కొన్ని పదాల స్థానంలో తన సొంత పదాలను ఉపయోగించింది. ఈ 'చదవడం' అనేది ముదిత "అర్థం చేసుకునే చదువుతుంది" అని తెలియజేస్తుంది. ఎందువల్ల అనగా అర్థం

అదే! అసలు కథ ఎప్పుడు మొదలవుతుందో అపుడు పిల్లల మెదడులో తన ఆ కథ తనకు అనుగుణంగా తన మాటలలో ముందుకు సాగుతుంది. అయితే అర్థం అలాగే ఉంటుంది, ముదిత ఏ శబ్దాలను అయితే ప్రయోగించిందీ వాటి ద్వారా అదే అర్థం వస్తుందని మనం గమనించగలం. పిల్లలు చదువుతుండగా వారి అవసరాలకు అనుగుణంగా మీతా వారి చదువులో సమాయం చేసింది. పిల్లలలో పఠనం నేర్చుకోవడం కొనసాగేలా ధైర్యాన్ని పెంచింది.

**భాష నేర్చుకొనే - నేర్పేక్రమంలో మదింపు / మూల్యాంకనం**

**మీతా ఏమి చూసిందంటే ....**

- శ్యామల ముద్రిత కథను తనశైలిలో చదువుతుంది.
- అలీ పూర్తి వాక్యము యొక్క ప్రత్యేక శబ్దాన్ని వేరు చేసి చదువుతున్నారు.
- జావేద్ చదవడానికి నానా తంటాలు పడుతున్నాడు. అతడు ఒకే శబ్దాన్ని రెండు మూడు సార్లు చదివి తర్వాత మరో శబ్దం / పదం పలుకుతున్నాడు.

**ఆలోచన-అంశాలు**

- మీ అభిప్రాయంలో అలీ మరియు శ్యామల చదవడంలో ఏం లోపాలున్నాయి?
- చదవడం నేర్చుకొనే ప్రక్రియలో శబ్దాలను తిరిగి చదవడం లేక ముద్రించిన శబ్దాల సాధనంలో వేరే శబ్దాలను ప్రయోగించడం సరియైనదేనా?
- చదవడంలో దేనికి ప్రాధాన్యత కలదు? వేగంగా చదవడం లే అర్థాన్నిస్తుందా? ఎందుకు?

## భాష మరియు సామాజిక ఒప్పందం

ఈ కథ ద్వారా పిల్లలతో కలిసి మహిళలు పని చేసే పరిస్థితి గురించి మాట్లాడవచ్చు.

- నీవు ఇంటిలో ఏయే పనులు చేస్తావు?
- మీ ఇంటిలో ఎవరెవరు ఏయే పనులు చేస్తారు?
- నీవు నీ పరిసరాలలో మహిళలు, బాలికలు ఎక్కడెక్కడ పని చేస్తున్నారో చూశావా?
- మహిళలు మరియు బాలికలు ఏయే పనులు చేస్తుండగా చూశావు?
- పనిచేసే సమయంలో వారికి ఎలాంటి ఆటంకాలు కలుగవచ్చు?
- పనులు చేసే విషయాలలో మహిళలు మరియు బాలికలు పురుషులు, బాలురకంటే తక్కువా? ఎందుకు?
- ఈ సంభాషణ పిల్లల్లో లింగ సంబంధ భావనలను / అనుభూతులను / ఆలోచనలను మేల్కొలిపేలా చేస్తుంది. భాష మరో లక్ష్యం సమాజంలోని సభ్యులను చేసుకోవడం.

**ఆలోచన - అంశాలు**

సాహసి బిత్తో కథలో లింగభేదాలకు / లింగ వివక్షతలతో ముడిపడిన అనేక సమస్యలు ఉన్నాయి. 3, 5, 8వ తరగతి పిల్లలతో ఈ కథ ద్వారా లిగ భేద సంబంధ సమస్యలపై మాట్లాడుతూ మీరు మీ ప్రశ్నలు ప్రతిస్పందనల మధ్య తేడా తీసుకువస్తావా? ఎందుకు?

## సందర్భం-భాష

భాషలో సందర్భానికి ప్రత్యేక ప్రాధాన్యత కలదు. ఇది సరైన అర్థం గ్రహించడానికి సహాయపడుతుంది. సందర్భం (స్థితి) మారడంతోనే అర్థం కూడ కలుగుతుంది. 'సాహసి బిత్తో' కథలో ఇలాంటి అనేక సందర్భాలు పిల్లలకు సందర్భానుసారం భాష ప్రయోగాన్ని అర్థం చేసుకొనుటకు సహాయం చేసేవి కలవు.

## జాతీయాలు (Idoms)

కథలో ప్రయోగించిన రెండు వాక్యాలవైపు ఉపాధ్యాయిని మీతా పిల్లల దృష్టిని ఆకర్షింప చేసింది.

- వారిని చూడడంతోనే రైతు యొక్క మెదడు మొద్దు బారింది.
- సింహం యొక్క మెదడు మొద్దుబారి పోయింది?

మీతా పిల్లలను అడిగింది.

- ఈ రెండు విషయాలను వేరే విధంగా చెప్పవచ్చా?
- మెదడు మొద్దుబారి పోయింది? దీని అర్థమేమిటి?
- భయపడే విషయాన్ని చెప్పడానికి వేరే పద్ధతులేమైనా ఉన్నాయా?

మీతా పిల్లలలో కలిసి భయపడే భావాన్ని వ్యక్తపరచే మరికొన్ని జాతీయాలు పంచుకొన్నది. మరియు ప్రయోగము అనగా జాతీయాల ప్రయోగాన్ని అర్థం చేసుకొనుటలో సహాయం చేసింది.

- రైతు కాలికింది నేల జారిపోయినది.
- సింహము యొక్క ప్రాణాలు ఇంకిపోయినవి.
- తోడేలు కళ్ళ ముందు చీకట్లు కమ్మినవి?

మీతా పిల్లలతో వారికి భయం కలిగించిన సందర్భాలను గురించి తెలియజేయమని అడిగింది. ఉన్నత తరగతులలో జాతీయాలనుపయోగిస్తూ కథ, వ్యాసం, అనుభవాలు రాయమని చెప్పవచ్చు. వాస్తవంగా కథను మనం ఎంతైతే చదువుతామో అంతగా భాష యొక్క వివిధ సందర్భాలు, చూపే కారణాలు మరియు అర్థం కూడ దొరుకుతాయి.

## అనువర్తనం (విషయానికి సంబంధించిన నిర్దిష్ట పదకోశ రిజిష్టర్)

కథలో బిత్తో చేతితో పిల్లలు కొడవలి చూశారు. పిల్లలతో కొడవలి ఎలా ఉపయోగిస్తారు. అదే దాని

గురించి సంభాషించవచ్చు. మీ ఇంట్లో కొడవలి ఉందా? / దానిని ఎవరు ఉపయోగిస్తారు? / కొడవలితో ఏమేమి చేస్తారు? మొదలగునవి. పిల్లలకు మరికొన్ని పనిముట్లు (ఉపకరణాలు) దోకుడు పార, సుత్తి, రంపము, (స్క్రూ డ్రైవర్ మొదలగునవి) బొమ్మలు చూసి వాటిపేర్లు ఉపయోగం గురించి మాట్లాడించవచ్చు. ఈ విధంగా పిల్లలు మిగతా విషయాలు / పనులతో ముడిపడిన పదకోశం (అనువర్తనం / రిజిష్టర్)లో కూడ పరిచితులౌతారు. మరియు ఆ పనుల గురించి సంభాషణ జరిగేటప్పుడు వాటితో సంబంధం గల పదకోశం మరియు భాషా ప్రయోగంలో కూడ పరిచయమౌతుంది.

**ఆలోచన – అంశాలు**

- భాష నేర్చుకొనేటప్పుడు మిగతా అంశాలపై కూడ అవగాహన పెరుగుతుంది. దీనిని మీరు సమర్థిస్తారా? అయితే ఎందుకు?
- సాహసి బిత్తో కథ చుట్టూ గల మొత్తం తరగతి ప్రక్రియలలో వినుట – చెప్పుట – చదువుట – రాయుట కూడ ఇమిడి ఉన్నాయి.

ఈ ప్రక్రియలో మూల్యాంకనం కూడ ఇమిడి ఉంది. ఉపాధ్యాయిని మీతా తన తరగతి పిల్లలతో నిన్నైతే భాషా ప్రక్రియలు నేర్పారో వాటిలో ఆ అవలోకనాల ద్వారా పిల్లల భాషా మూల్యాంకనం ఆధారంగా అవసరాను గుణంగా వారికి తగిన సహాయం చేయగలుగుతూ పోయింది. మీతా భాషా మూల్యాంకనం చేసేటపుడు అనేక మూల్యాంకన అంశాలను దృష్టిలో పెట్టుకొన్నది. మనం ఈ కింది పట్టిక ద్వారా ఆ మూల్యాంకన అంశాలను తెలుసుకునే ప్రయత్నం చేద్దాం!

## భాష మూల్యాంకన అంశాలు

| వినుట–చెప్పుట (Listening-Speaking) | చదవడం (Reading) | రాయడం (Writing) |
|---|---|---|
| • ధైర్యంగా ఆసక్తికరంగా ఇతరుల మాటలు వినుట.<br>• విని తమ ప్రతిస్పందనల వ్యక్తపరచే చొరవ, తమ భాషలో తన భావాలు చెప్పుట.<br>• తన మాటలకు తర్కం జోడించుట. వ్యక్తీకరించే ఆలోచనతో వాస్తవికత మరియు నూతనత్వం.<br>• ఆలోచనలలో క్రమబద్ధత చెప్పడంలో స్పష్టత తగిన హెచ్చుతగ్గులు వేషం, ప్రవాహంతో తన భావాలు చెప్పుట. | చదవటం పట్ల ఉద్రేకం ఆసక్తి అంచనా వేస్తూ చదవడం.<br>• చదివేటప్పుడు విభిన్న వ్యూహాల ప్రయోగం.<br>• చదివిన సామగ్రితో అర్థాల నిర్మాణం.<br>• సహజ హెచ్చుతగ్గుల ప్రవాహం మరియు వేగంలో భావాను గుణంగా చదవడం చదివిన సామగ్రి గురించి తన ప్రతి స్పందన / అభిప్రాయం మొదలైనవి వ్యక్తపరచుట. | • రాయడంలో ఉద్విగ్నత, ఉద్రేకం.<br>• సందర్భాన్ని బట్టి శబ్దాలు మరియు వాక్యాల ఎంపిక.<br>• వ్యక్తీకరణ, భావాలలో వాస్తవికత, నైతనత్వం మరియు మూహాశక్తి.<br>• ఆలోచనలతో క్రమబద్ధత స్వీయ నియంత్రణలో రాయగలుగుట.<br>• విరామ చిహ్నాల ప్రయోగం సక్రమ వినియోగం. |

భాషా మదింపు / మూల్యాంకనానికి సంబంధించిన పైన ప్రస్తావించిన అంశాలు చివరివి కావు. తరగతి మరియు పిల్లల స్థాయి మరియు భాషకు సంబంధించిన తరగతి ప్రతిస్పందనలు అత్యంత కలిగి ప్రాధాన్యత కలిగిన అంశాలు. పిల్లల ద్వారా భాషా ప్రయోగం, అది మౌఖిక భాషైనా, లిఖిత భాషైనా పిల్లల సందర్భంలోనే వాళ్ళ మూల్యాంకనం / మదింపు జరగాలి. పిల్లల అభ్యసనం విషయంలో ఒకరితో ఒకరిని పోల్చరాదు. పోలికలు సరైనవి కావు. ఎందుకంటే భాష యొక్క మూల్యాంకనం ద్వారా లభించిన సమాచారాన్ని ఇతర ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు పిల్లలకు పంచాలి. దానివల్ల పిల్లల భాషాభివృద్ధిలో అందరూ తమ వంతు పాత్ర నిర్వహించే అవకాశం సూచిస్తుంది.

## భాషా తరగతి గది – కవితలు

కవిత మానవుల సహజ భావ వ్యక్తీకరణ కవితలు చెప్పడం, శాయరీలు చెప్పడం దాని ప్రభావంతో ఆనందిస్తూ తన్మయత్వం చెందడం మనం చూస్తూంటాం. మన జీవితం లయ సంగీతం కలసి ఉంటాయి. అప్పుడప్పుడు బాలగేయాలు, పాటలు మరియు గజల్స్ ఎప్పుడయినా భక్తి పదాలు మరియు భజనల రూపంలో ఉంటే ఎప్పుడయినా కార్యరూఏపంలో కవిత మన సహచరిగా మారిపోతుంది. అందువల్ల కవితా శిక్షణ ఒక సాహిత్య శైలి యొక్క శిక్షణ మాత్రమే కాదు. దీని యొక్క ఆశయం జీవితాలలో గల లయ, సంగీతం మరియు ప్రవాహాన్ని స్పృశించుట, విద్యార్థుల ఉపాధ్యాయుల మధ్య గల బాల్యానుభవాలు / చిలిపిదనాన్ని పటిష్టపరచడం.

## కథ చదివే – చదివించే ఉద్దేశ్యం

- సాహిత్యం యొక్క ఇతర శైలులతో పోల్చి కవిత యొక్క నిర్మాణాన్ని అర్థం చేసుకొనుట.
- కవితలో దాగిన శబ్దం, అర్థం, లయ, మొదలగు వాటి సంబంధాలు గుర్తించుట.
- స్వరంలో తగిన హెచ్చుతగ్గులతో చదవడం (ప్రత్యేకించి ఆధునిక కవిత సందర్భంలో).
- విద్యార్థులలో గల సంగీతం, లయ (Rhym) మొదలగు వాటిని దృష్టిలో పెట్టుకొనుట.

ఛాయావాద్, సూర్యకాంత్ పాణి నిరాలా కవితకు సంబంధించిన సమాచారం నవీకరించుట / విస్తరించుట చేయాలి. దానితో పాటు రచనావళి నుండి 'ధ్వని' కవితను చదవాలి మరియు సంగ్రహిచాలి. కవి నిరాలా జీవిత సంఘర్షణ సమాచారం సేకరించాలి. మరియు ధ్వని కవితకు దీనికి సంబంధాన్ని తెలుసుకోవాలి.

- 'ధ్వని' కవితకు సంబంధించిన దృశ్య శ్రవణ పాఠం సహ కవితల సంగ్రహణ మరియు ICT కలయిక ఉపయోగ సందర్భంలోనికి ఇది ఉపయుక్తం.
- విద్యార్థులు మరియు కీ రిసోర్సు పర్సన్స్‌లో జరిగే కార్యకలాపాల ప్రణాళిక మరియు రూపురేఖ నిశ్చయించాలి.

- దృశ్య, శ్రవణ, చార్ట్, పోస్టర్ (గోడ పత్రిక) బొమ్మ, ప్రాజెక్టు, మూల్యాంకనం / మదింపు మొదలగు వాటిని అంచనా వేయుట, సమీకరించుట మరియు రూపురేఖ నిశ్చయించాలి.
- పైన తెలిపిన ఏర్పాట్లు చేస్తేనే ప్రథమ భాష, ద్వితీయ భాష మరియు తృతీయ భాషను కూడ దృష్టిలో ఉంచుకోవలసి ఉంటుంది. ద్వితీయ మరియు తృతీయ భాష కొరకు భాష యొక్క వాతావరణ అత్యవసరం. దీని కొరకు ICT మరియు భాషా వాతావరణం సృజన కొరకు ఇతర బోదనోపకరణ్యాలను ఉపయోగించవచ్చు.
- కవితలో వచ్చిన ప్రత్యేక భాషా ప్రయోగాల వైపు దృష్టి నిలుపుటకు కార్యక్రమాల ప్రణాళిక తయారు చేయాలి. కవిత చదవడం, చదివించడం పద్ధతుల గురించి మనం నిరాలా యొక్క 'ధ్వని' (వసంత్ భాగ్–3), తరగతి–8 లోని పాఠ్యాంశాన్ని ఉదాహరణగా తీసుకుందాం.
- కవితలో గల మహాత్మకత, ధన్యాత్మకత, ఇంద్రియ సాక్షాత్కారాన్ని అనుభూతి చెందడం.
- కవిత చదవడం, రాయడం పట్ల ఆసక్తి పెంపొందించుట.
- అలాంటి మరికొన్ని కవితల సంబంధాన్ని అర్థం చేసుకొనేలా చేయడం.
- ప్రక్రియ రూపంలో కవిత మరియు దాని వారసత్వాన్ని తెలుసుకోవడం.
- భాష యొక్క వివిధ రూపాల గురించి తెలుసుకొనుట.

ప్రాథమిక తరగతులలో భాష నేర్చుకొనుట – నేర్పుట యొక్క ప్రక్రియను అర్థం చేసుకొనుట. కథ మరియు చదివే రాసే అవకాశాలు వీడియో చూడవచ్చు. దీని లింక్ mcert.nin.in/html/primary.html.

## పఠనం / చదవడం – చదివించడం యొక్క సంసిద్ధత

ఏదైనా పాఠాన్ని విద్యార్థులకు చదివించే / బోధించే ముందు ఉపాధ్యాయుడు సంసిద్ధంగా ఉంటాడు. సంసిద్ధత అనేది ఉపాధ్యాయుని శిక్షణ సామర్థ్యంగా చెప్పవచ్చు / అంచనా వేయవచ్చు. అంటే పాఠ్యాంశాల భావనల బోధనకు అవసరమైన బోధనోపకరణాలను బోధనా వ్యూహాలను అంచనా వేసుకొని ఉపాధ్యాయుడు / ఉపాధ్యాయిని తమకు తాము సిద్ధమై, సమర్థులుగా మారుట. దీనిలో చదివించబోయే విషయం యొక్క సందర్భంలో అవసరమైన సమాచారంతో తనను తాను నవీకరించుకొనుట కలదు. ఉపాధ్యాయుడు తలచుకుంటే విషయ ప్రాముఖ్యతను అనుసరించి ఏ విధమైన ఫార్మాట్‌లో నైనా విషయానికి సంబంధించిన అవసరాల జాబితా తయారు చేసి ఉపయోగించగలడు. దానికి అనుగుణంగా ప్రణాళిక చేయవచ్చు. ఉదాహరణకు 'ధ్వని' 'కవిత' బోధనకు సంబంధించి సంసిద్ధత సూచిక దిగువ పేర్కొనబడింది. దీనిని ఉపాధ్యాయుడు అవసరానికి అనుగుణంగా సవరింఇచుకోవచ్చు, మార్పు చేర్పులు చేసుకొని బోధన ప్రణాళిక రూపకల్పన చేసుకొని అమలు చేయవచ్చు.

- ఉపాధ్యాయుడు పద్యాన్ని ఆదర్శపఠనం (Model Reading) పద్యాన్ని పాడుతూ (Model Reading) చేస్తూ ఈ సందర్భంగా పిల్లలందరూ తమ దగ్గరున్న పాఠ్యపుస్తకాన్ని మూసి వేసి శ్రద్ధగా వినే విధంగా

ఉపాధ్యాయులు సూచనలివ్వాలి. అవసరమనుకుంటే సంక్షిప్తంగా పద్యభాగాన్ని వివరించాలి.

- పద్యానికి సంబంధించిన ఇతివృత్తానికి అనుగుణంగా చిన్న ప్రశ్నలతో, పదాలు, పదబంధాలు, పద్య పంక్తుల ఆధారంగా పిల్లల్ని ప్రశ్నలడిగి సమాధానాలు రాబట్టాలి.
- రెండోసారి కూడ ఉపాధ్యాయుడు పద్యాన్ని ఆదర్శపఠనం చేయాలి.
- ఉపాధ్యాయుడు పఠించిన పద్యాన్ని తమ తమ పాఠ్యపుస్తకాలలో ముద్రిత పద్యాన్ని మౌన పఠనం చేస్తూ విద్యార్థులు అనుకరిస్తారు.
- పద్యంలోని నూతన పదాలు / కఠిన పదాలకు అర్థం తెలుసునో లేదో ఉపాధ్యాయుడు పిల్లలను ప్రశ్నించాలి.
- పిల్లలచే పద్యాన్ని మౌనపఠనం చేయించాలి.
- ఇలా చేయడం వల్ల పద్యంలోని భాష, భావాన్ని పిల్లలు ప్రశ్నించటానికి సహాయపడుతుంది.

బహుళ సమాధానాలు గల చర్చలలో విద్యార్థులు గల పాల్గొనడం వల్ల పాఠ్యపుస్తకాల పరిధిని దాటి (Beyond textbooks) తమ అనుభవాలను వ్యక్తీకరించడానికి సహాయపడుతుంది. ఒకవేళ అదే ఇతివృత్తంగల పద్యాన్ని గాని, పద్య పంక్తులను గాని ఆదర్శపఠనం చేసినట్లయితే పద్యబోధన ఆసక్తి కరంగా ఉంటుంది.

## సాహిత్య అంశాల బోధన

భాషా బోధన వివిధ సాహిత్య రచనా ప్రక్రియలలో కూడి ఉంటుంది. వీటిలో కథలు, జానపద కథలు (పోల్కా కథలు) పాటలు, నాటకాలు, స్వీయచరిత్ర రచనలు ఇంటర్వ్యూలు, పద్యాలు అలాగే ఉపయుక్తమైన అన్వేషణాత్మక గ్రంథాలు గొప్ప పఠనానుభవాన్ని అందించడానికి ఉన్నాయి. ఇవి పిల్లలు తమ భాషా నైపుణ్యాలను బలోపేతం చేసుకోవడం మరియు విలువల అభివృద్ధికి దోహదపడుతాయి. లింగ సమానత్వం, సమ్మిళిత విధానాలు పర్యావరణం పట్ల సున్నితత్వం కలిగి ఉంటారు.

## పద్యకవిత్వాన్ని బోధించడం

పద్య కవిత్వం సంప్రదాయ గ్రాంధిక భాషను ఉపయోగించడాన్ని సూచిస్తుంది. అందువల్ల దీనికి ప్రత్యేక బోధన పద్ధతి అవసరమౌతుంది.

పద్యం / కవిత పూర్తిగా అర్థం కాకున్నా దాని గురించి చెప్పడం మనకున్న అనుభవమే. కవితలోని లయ, గమనం / ప్రవాహం వల్ల పాఠకునికి / శ్రోతకు ఎక్కువ శ్రమ లేకుండా ద్విపదులను, పంక్తులను జ్ఞాపకం పెట్టుకోవడానికి మరియు గుర్తించడానికి దోహదపడతాయి. ఒక కవిత, ముఖ్యంగా చిన్నకవిత శ్రోతపై తక్షణ ప్రభావాన్ని చూపి పాకుని ఉద్వేగాలను భావాలను సూటిగా తాకుతుంది.

పద్య కవిత్వం ద్వారా వ్యాకరణాంశాలను బోధించరాదు. వ్యాకరణాంశాల బోధనకు పద్యకవితను వినియోగించరాదు. పద్యాలను విని ఆనందించడానికి బోధించాలి భావాలు, ఆలోచనలు, అలంకారాలు,

పదజాలం వంటివి చెప్పడానికి పద్యాన్ని బోధించాలి. అలా కాకుండా పద్యాల్లోని ప్రతి పదానికి అర్థాలు చెబుతూ వ్యాకరణాంశాలు బోధిస్తే పద్య సౌందర్యం కనుమరుగౌతుంది.

పద్యబోధనకు సంబంధించిన ఈ దిగువ ఇచ్చిన సూచనలు చూడండి.

- పద్యబోధనకు పిల్లలను సిద్ధం చేయడానికి, పద్యభావాలకు అనుగుణమైన అనుభవాలను మాట్లాడించాలి.
- పద్యం గురించిగాని, కవిగురించిగాని పిల్లలు మాట్లాడలేరు.

## కృత్యం - 3

### పఠనానంతర కృత్యం (Post Reading)

"ఒక వేళ ఏమిటి?" ("What if"?) అనే వ్యతిరేక భావనకు బదులుగా ఆనందాన్ని, సంతోషాన్ని, ఆహ్లాదాన్ని తీసుకొచ్చే కొన్ని పరిస్థితులను రాయమని పిల్లలను ప్రోత్సహించవచ్చు.

1.

2.

3.

4.

## కృత్యం - 4

మీ జీవితంలో మీకు నచ్చని కొన్ని సానుకూలమైన (ఒకవేళ ఏమిటి) "What if"? జాబితారాయండి. పిల్లలను సంఘటనల ఆధారంగా ఒక 'కవిత' రాయమని కోరవచ్చు. ఉదా :

- పాఠశాలను సెలవులైతే ఏమి చేయాలి?
- చేపలు ఎగిరిపోతే ఎలా ఉంటుంది?
- చెట్లకు స్వీట్లు కాస్తే ఎలా ఉంటుంది?
- ఇల్లు తినుబండారాలతో నిర్మిస్తే ఎలా ఉంటుంది?

## కృత్యం-5

### మాట్లాడటం / భాషణం (Speaking)

- కొన్ని అంశాలను గూర్చి చర్చించవచ్చు. మరియు వాటి గురించి పిల్లలను కోరవచ్చు అవి ఇలా ఉండవచ్చు.
- మీరు నష్టపోతే ఏమిటి? ...
- భూమి లేకపోతే ఏమిటి? ...

పిల్లలు తాము అనుభవిస్తున్న, చుట్టూ ఉన్న జీవితాన్ని ప్రశంసించడానికి వీలుగా కృత్యాలను తయారు చేసుకోవచ్చు. ఒక సెట్‌లో తక్కువ స్థాయి ప్రశ్నలను కృత్యపత్రం ద్వారా ఇచ్చి సాధన చేయమని చెప్పవచ్చు. ఈ కృత్యాన్ని తరగతి విద్యార్థులను 3 లేక 4 జట్లుగా చేసి నిర్వహించవచ్చు. ప్రతి సమూహం కవితకు సంబంధించిన ఒక అంశంతో సాధన చేయవచ్చు మరియు ఒక చర్చ తర్వాత ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని కోరవచ్చు. తర్వాత విద్యార్థులను వ్యక్తిగతంగా రాయమని కోరాలి.

**6వ తరగతి అభ్యసన ఫలితాలు**

| బోధనాభ్యసన ప్రక్రియలు (Teaching Learning Process) | అభ్యసన ఫలితాలు (Learning Outcomes) |
|---|---|
| • వివిధ రకాలైన సాహిత్యాన్ని చదవడం ఉదా : గద్యం, పద్యం అర్థం చేసుకోవడానికి ప్రశంసించే ఆటలు. ప్రశ్నలకు జవాబులు రాయడం.<br>• పఠించిన, చదివిన అంశాల ఆధారంగా విద్యార్థులను ప్రశ్నించడం. | • వైవిధ్య భరితమైన ఇంగ్లీషు / బ్రెయిలి సాహిత్యాన్ని చదవాలి. ముఖ్యమైన ఆలోచనలు గుర్తించడం పాత్రలు క్రమపద్ధతిలోని ఆలోచనలు మరియు తమ అనుభవాలతో పోల్చుకోవడం. |

## దృష్టాంతం-8

**తరగతి : 6**

**పాఠ్యపుస్తకం పేరు :** Suckle "What if"

పిల్లల మనసులోని అనుమానం తపన గురించి ఈ కవిత చదవాలి. కవితలో ఆసక్తి రేకెత్తించడానికి పిల్లలు ఈ కింది వాటిని అడుగవచ్చు.

### కృత్యం-1

- మీరు దేనికోసమైనా, ఎవరి వల్ల నైనా భయపడుతున్నారా?
- మీరు భయపడిన ఏదైనా ఒక సంఘటన గురించి చెప్పండి.
- మీరు దేని గురించి ఆందోళన చెందుతున్నారు?
- ఈ ఆలోచనలను ఎలా అధిగమించాలి?

### కృత్యం-2

చదివే సమయంలో (While Reading) ఉపాధ్యాయుడు నల్లబల్లపై రెండు నిలువు గళ్ళు గీయాలి. పద్యంలో ఇచ్చిన సంగతనలను వర్గీకరించడానికి అని చెప్పాలి.

| నాకు జరిగిన సంఘటనలు | నాకు జరగని సంఘటనలు |
| --- | --- |
| | |

ముఖ్య విషయ నిపుణులు (Key Resource Persons)

కోసం కార్యకలాపాలు (Activities)

మీ రాష్ట్ర పాఠ్య పుస్తకాలలో ఏదేని ఒక తరగతి నుండి ఒక కవితను ఎంపిక చేసుకోండి. పైన చర్చించిన వివిధ వ్యూహాలు ఆధారంగా ఒక కృత్యం / కృత్యాలను చేయించండి. ఈ ఇగువ పుస్తకాలు తప్పనిసరిగా చదివి సమీక్ష రాయించాలి.

పిల్లల భాష మరియు ఉపాధ్యాయుడు

పగటి కల గిజాబాయి బదేకా

## స్వీయ మూల్యాంకనం

భాషాబోధనాభ్యసనం కొరకు వివిధ భావనలు, భావాలు మరియు వ్యూహాలు ఈ మాడ్యూల్‌లో ఉన్నాయి. మీ అవగాహన ఆధారంగా దిగువ పేర్కొన్న వాటికి జవాబులు ఇవ్వండి.

- భాషాభ్యసనసంలో కృత్యాలు / కార్యకలాపాలు ఏమిటి?
- పాఠ్యప్రణాళిక అంతటా భాష యొక్క పాత్ర ఏమిటి? (Language across Curriculum).

## References, Resources and Websites


1. Badheka, Gijubhai. 2018. Divasvapna. National Book Trust, New Delhi.
2. Clay, Marie. M. 1991. Becoming Literate, the construction of inner control. Auckland, Heinemann.
3. Copper. J.D. 2000. Literacy: Helping children construct meaning (2nd ed.). Houghton Mifflin Company. Prinston, New Jersey.
4. Cummins, Jim and Swain Merrill. 1986. Bilingualism in education: aspects of theory, research, and practice. Longman.
5. Kumar, K. 2008. The Child's Language and the Teacher. National Book Trust, New Delhi.

6. Mason, J. and S. Sinha. 1992. Emerging literacy in the early childhood years: Applying a Vygotskian model of learning and development University of Illinois at Urbana-Champaign.

7. NCERT. 2005. National Curriculum Framework–2005. New Delhi.

——. 2006 a. Position Paper of the National Focus Groups on Teaching of Indian Languages. New Delhi.

——. 2006b. Position Paper of the National Focus Groups on Teaching of English. New Delhi.

——. 2008. Padhne ki Samajh New Delhi

——. 2009. Teaching of English at Upper Primary Stage. Training Modules for Professional Development of Teachers in the North Eastern States. New Delhi.

——. 2011. Samjka madhyam. (Medium of Learning). New Delhi.

——. 2012. Inservice Professional Development Package: Teaching of Hindi. (Secondary Stage) published under RMSA (unpublished training packge).

——. 2012. Inservice Professional Development Package:

8. Teaching of English (Secondary Stage) published under RMSA (unpublished training packge). Avaialble at www. ncert.nic.inhttp://www.ncert.nic.in/departments/nie/dse/activities/advisory_board/PDF/RMSA_PACKAGE_ENGLISH.pdf.

9. ——. 2012. NCERT Source Book on Assessment for Classes

I–VIII Languages-Hindi. New Delhi.

——. 2012 .NCERT Source Book on Assessment for Classes

I –VIII Languages-English. New Delhi.

——. 2013. Likhne ki Shuruat- Ek Samwad. New Delhi.

——. 2015. Continuous and Comprehensive Evaluation. New Delhi

——. 2017. bhasha shikshan-Textbook in Hindi Language Education for pre-service teacher education courses. New Delhi

——. 2015. Teachers' Handbook for English- Honeysuckle-VI. New Delhi.

——. Teachers' Handbook for English Honeycomb–VII. New Delhi.

——. Teachers' Handbook for English Honeydew–VIII. New Delhi.

10. Sinha, S. 2000. Acquiring Literacy in Schools. #493. Redesigning Curricula in journal Seminar.